News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :128 | ఖమ్మం | సోమవారం, జూన్ 23, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## యుద్ధంలోకి అమెరికా
# ఇరాన్‌పై బాంబుల వర్షం

ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్
అణు కేంద్రాలపై యూఎస్ భీకర దాడులు

- బీ–2 స్పిరిట్ బాంబర్లతో అటాక్
- డొనాల్డ్ ట్రంప్ అధికారిక ప్రకటన
- చరిత్రను మార్చే నిర్ణయమన్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

**ప్రతిఘటనగా మిస్సైల్స్‌తో విరుచుకుపడ్డ ఇరాన్**

అమెరికా ప్రారంభిస్తే .. తాము అంతం చేస్తామని వార్నింగ్

జెరూసలేం, టెల్ అవీవ్ సహా 400 ప్రాంతాల్లో సైరన్లు


ఇది అంతర్జాతీయ శాంతి, భద్రతకు ముప్పు: యూఎన్ఓ

శాంతి కావాలో.. విషాదం కావాలో ఇరాన్ తేల్చుకోవాలి. ఆ దేశం ఇప్పుడు కచ్చితంగా యుద్ధానికి ముగింపు పలికేందుకు అంగీకరించాల్సిందే
-అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వివరాలు 2లో..

## తగ్గకపోతే మరిన్ని దాడులు

అణు ముప్పును ఆపడమే మా లక్ష్యం
పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పే బాధ్యత ఇరాన్‌దే
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



## హై అలర్ట్

- ఇజ్రాయెల్‌లో దేశవ్యాప్తంగా స్కూళ్లు, ఆఫీసుల మూసివేత
- విమానాల రాకపోకలు క్లోజ్
- అమెరికాలో పటిష్ట నిఘా

# ఫోన్లు ట్యాప్ అయినవారి పేర్లు వెల్లడించాలి

- కేసీఆర్, కేటీఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగింది: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- గత ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే ఫోన్ల ట్యాపింగ్ అని మహేశ్ గౌడ్ ఆరోపణ
- ట్యాపింగ్ బాధితుల జాబితా బయటపెట్టాలని వ్యాఖ్యలు
- దోషులు ఎంతటివారైనా జైలుకు పంపడం ఖాయం



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లదే పూర్తి బాధ్యత అని, వారి ప్రమేయం, కనుసన్నలతోనే ఈ మొత్తం వ్యవహారం నడిచిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ కుంభకోణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరూ చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని, దోషులు ఎంతటి వారైనా జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు.సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్, ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఘాటుగా స్పందించారు. "గత ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, పలువురు పారిశ్రామికవేత్తల ఫోన్లను విచక్షణారహితంగా ట్యాప్ చేసిన పాపం బీఆర్ఎస్‌దే. కేవలం ప్రతిపక్షాలనే కాకుండా, సొంత పార్టీ నేతలను కూడా వారు వదల్లేదు. ఈ అక్రమ దందా అంతా కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలు, వారి ప్రమేయంతోనే జరిగిందని మేము బలంగా విశ్వసిస్తున్నాం" అని ఆయన అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కు గురైన బాధితుల పేర్లను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తక్షణమే బయటపెట్టాలని ఆయన స్పష్టం చేశారు. "ఈ వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని గౌడ్ స్పష్టం చేశారు.



# 'కాళేశ్వరం'పై భాజపా విధానం మారదు

- భారాస, కాంగ్రెస్‌వి కుమ్మక్కు రాజకీయాలు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో భాజపా స్టాండ్ మారిందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రధాని మోదీ చెప్పిన మాటలే తమ పార్టీ విధానమని, ఇందుకు భిన్నంగా పార్టీలో ఎవరు

వివరాలు 2లో..

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్

- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు భాజపాతోనే నెరవేరుతాయి
- 'వికసిత్ భారత్ సంకల్ప సభ'లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



కాంగ్రెస్, భారాసలు 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని, శాసనసభ ఎన్నికలు ఎప్పుడు జరిగినా రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో.. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎన్నికై ఏడాదైన సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలో 'వికసిత్ భారత్ సంకల్ప సభ' జరిగింది. ముఖ్య అతిథిగా కిషన్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. "ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. కేసీఆర్ కుటుంబం బారినపడి రాష్ట్రం ఏ రకంగా దెబ్బతిన్నదో మనకు తెలుసు. ధనిక రాష్ట్రంగా

వివరాలు 2లో..

# కాకా స్ఫూర్తితో పనిచేస్త ..పేదల సంక్షేమానికి కృషి చేస్త

- మాలలు ఆత్మగౌరవంతో బతకాలి
- అందరూ కలసికట్టుగా ఉండాలని పిలుపు
- జాతీయ షెడ్యూల్ కులాల, హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో మంత్రికి సన్మానం

తన తండ్రి కాకా వెంకటస్వామి స్ఫూర్తి తో పని చేస్తానని, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మాలలు ఆత్మగౌరవంతో బతకాలని, అందరూ కలసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. మాలలకు రిజర్వేషన్ల పెంపు,

వివరాలు 2లో..



# సింగయ్య మృతి కేసులో ఏ2గా జగన్

- ఏ1గా వాహన డ్రైవర్ రమణారెడ్డి
- నిందితులుగా వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజిని
- తెలిసీ మృతికి కారణమయ్యారని సెక్షన్లు మార్చిన పోలీసులు

రెంటపాళ్ల పర్యటన సందర్భం గా తాను వెళ్తున్న వాహనం కింద పడి చీలి సింగయ్య మృతికి కారణమైన వైకాపా అధినేత, మాజీ సీఎం జగన్‌పై కేసు నమోదైంది. ఈ కేసులో ఆయనను రెండో నిందితుడు(ఏ2)గా పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై గత వారం గుంటూరులోని నల్లపాడు స్టేషన్‌లో మృతుడు సింగయ్య భార్య లూర్థుమేరీ



వివరాలు 2లో..

# కల్తీ విత్తనాల విషయంలో ఉక్కుపాదం మోపాం




కరీంనగర్ జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ సమీక్ష నిర్వహిం చారు. జిల్లాలో పెండింగ్ పనులు, అభివృద్ధి ప్రతిపాదనలు, సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడు తూ.. రైతులు హార్టీకల్చర్ సాగుపై దృష్టి సారించా లని.. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కల్తీ విత్తనాల విషయంలో ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు .తెలంగాణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో

వివరాలు 2లో..

# ఎర్రజండా చూస్తే బీజేపీ నేతలు భయపడుతున్నారు..

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతలు ఎర్రజండా చూస్తే భయపడుతున్నారని కొత్తగూడెం ఎమ్మెల్యే.. సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మంచిర్యాల జిల్లాలో జరిగిన సీపీఐ 4వ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేస్తున్న మావో యిస్టులను ఎందుకు చంపుతున్నారని కూ నంనేని ప్రశ్నించారు.కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ఆపకపోతే హిట్లర్ కు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. మావోయిస్టుల ఏరివేతను బేషరతుగా

వివరాలు 2లో..

# యుద్ధంలోకి అమెరికా ఇరాన్‌పై.. బాంబుల వర్షం

- మొదటి పేజి తరువాయి

జలసంధిని మూసివేయాలని ఇరాన్ యోచిస్తోంది.

దీంతో అంతర్జాతీయ రవాణాకు తీవ్ర విఘాతం కలిగే అవకాశం ఉంది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం చేసే ఉద్దేశం తమకు లేదని అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. కేవలం అణు స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని తెలిపింది. నాయకత్వాన్ని మార్చాలనే ఆలోచనా లేదని రక్షణ మంత్రి పీటర్ హెగ్సెత్ స్పష్టం చేశారు.

**అణు కేంద్రాలే లక్ష్యంగా..**

ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై ఆదివారం తెల్లవారుజామున అమెరికా దాడులు చేసింది. పర్వతాల అడుగున 90 మీటర్ల లోతున ఉన్న ఫోర్డో కేంద్రంపై బీ2 బాంబర్లతో 14 బంకర్ బస్టర్ బాంబులను వేసింది. 13,500 కేజీల ఈ జీబీయూ–57 బాంబులు పర్వతాల్లో అడుగుకు దూసుకెళ్లి పేలిపోయాయి. అమెరికా యుద్ధ విమానాలు ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించి లక్ష్యాలను ఛేదించి క్షేమంగా తిరిగి వచ్చాయి. దీంతోపాటు సబ్‌మెరీన్ల నుంచి 30 తోమహాక్ క్షిపణులతో మిగిలిన అణు కేంద్రాలపై అమెరికా విరుచుకుపడింది. ఈ దాడులు ఇరాన్ కాలమానం ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున 2.10 గంటలకు, అమెరికా కాలమానం ప్రకారం.. శనివారం రాత్రి 6.40, 7.05 గంటల మధ్య జరిగాయి. అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకొచ్చి ప్రకటన చేశారు. అణు స్థావరాలను ధ్వంసం చేశామని చెప్పారు. 'ఫోర్డో ఈజ్ గాన్' అని వ్యాఖ్యానించారు.

ప్లానెట్ ల్యాబ్స్ పీబీసీ అందించిన చిత్రాల్లో.. ఫోర్డో కేంద్రం ఉన్న పర్వతం ధ్వంసమైనట్లు కనిపించింది. ప్రవేశ మార్గాలన్నీ ధ్వంసమయ్యాయి. ఆ కేంద్రానికి చేరుకోవాలంటే ఇరాన్ మళ్లీ కొండను తవ్వాల్సి ఉంటుంది.

ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసేందుకు అమెరికా 7 బీ–2 స్పిరిట్ బాంబర్లు సుదీర్ఘ సమయం ప్రయాణించాయి. ఇవి అమెరికాలోని మిస్సోరి నుంచి దాదాపు 18 గంటలపాటు ప్రయాణించాయి. ఈ విమానాలు గాల్లోనే ఇంధనం నింపుకొన్నాయి. ఈ ఆపరేషన్‌లో మొత్తం 125 యుద్ధ విమానాలు పాలుపంచుకున్నాయి.

ఇరాన్ క్షిపణి దాడుల కారణంగా ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో ధ్వంసమైన భవనాల వద్ద సహాయక చర్యలు

కాంగ్రెస్ అనుమతి లేకుండానే..

అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండానే ట్రంప్ ఇరాన్‌పై దాడికి దిగారు. అంతేకాకుండా అమెరికా బలగాలపై దాడులు చేస్తే మళ్లీ విరుచుకుపడతామని ఆయన హెచ్చరించారు. శాంతి కావాలో.. విషాదం కావాలో తేల్చుకోవాలని హితవు పలికారు. 'అన్ని విమానాలు ఇరాన్ గగన తలం నుంచి బయటకు వచ్చాయి. ఫోర్డోపై బాంబులను వేశాం' అని సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టులో ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాకు, ఇజ్రాయెల్‌కు, ప్రపంచానికి ఇదొక చరిత్రాత్మక సమయం. ఇరాన్ ఇప్పుడు కచ్చితంగా యుద్ధానికి ముగింపు పలికేందుకు అంగీకరించాల్సిందే' అని వ్యాఖ్యానించారు.

దాడులపై ట్రంప్ ప్రకటన అనంతరం శ్వేతసౌధంలోని పశ్చిమ భాగంలో లైట్లను ఆర్పేశారు. సైరన్ మోగింది. అయితే ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగలేదు.

ఇరాన్ ఒప్పందానికి రాకుంటే మరిన్ని లక్ష్యాలపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు.

దాడుల అనంతరం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ట్రంప్ ఫోన్ చేశారు. 'ఇరాన్ అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న మీ సాహసోపేత నిర్ణయం అద్భుతం. చరిత్ర గతిని అమెరికా మార్చనుంది' అని ట్రంప్‌ను ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. ఇజ్రాయెల్, ప్రపంచంలోని యూదులందరి తరఫున శిరసు వంచి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు.

అలవాటు ప్రకారం ఇరాన్‌కు ట్రంప్ రెండు వారాల గడువు ఇచ్చారేగానీ.. ఆయన రెండ్రోజులు కూడా ఆగలేదు. అమెరికాలోని వైట్‌మన్ ఎయిర్‌బేస్ నుంచి బీ–2 బాంబర్లు, కేసీ–135 స్ట్రాటో ట్యాంకర్లు బయల్దేరి వెళ్లాయి.

**ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం**

అమెరికా దాడులు చేసిన కొద్ది గంటల్లోనే ఇజ్రాయెల్‌పై ఇరాన్ విరుచుకుపడింది. 40 క్షిపణులను ఆ దేశంపైకి ప్రయోగించింది. అందులో బహుళ వార్‌హెడ్లను మోసుకెళ్లగల అత్యంత శక్తిమంతమైన ఖోరంశహర్–4 క్షిపణులూ ఉన్నాయి. ఈ దాడుల్లో టెల్ అవీవ్‌లోని ఒక బహుళ అంతస్తుల భవనం నేలమట్టమైందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. 80 మందికి స్వల్ప గాయాలయ్యాయని వెల్లడించారు. అయితే ఆ భవనంతోపాటు ఆ వీధిలో ఉన్న పలు ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

ఇజ్రాయెల్‌పై మూడో తరం ఖీబర్‌షెకన్ బాలిస్టిక్ క్షిపణులనూ ఇరాన్ ప్రయోగించింది. ఇది బహుళ వార్‌హెడ్లను మోసుకెళ్లగలదు. దీనికి అడ్వాన్స్‌డ్ టెర్మినల్ గైడెన్స్ వ్యవస్థ ఉంది.

ఇజ్రాయెల్‌లోని బెన్ గెరియన్ విమానాశ్రయం, అతి పెద్ద బయాలాజికల్ పరిశోధన కేంద్రం, బ్యాకప్ మిలిటరీ కమాండ్ హబ్‌లపై ఇరాన్ దాడులు చేసింది. అవి తీవ్రంగా ధ్వంసమైనట్లు ఫొటోల్లో కనిపిస్తోంది. అయితే విదేశీ జర్నలిస్టులను ఆ ప్రాంతాల్లోని అనుమతించలేదు.

వీటితోపాటు 14 వ్యూహాత్మక ప్రాంతాలపై ఇరాన్ దాడులు చేసింది. ఇందులో హైఫా, టెల్ అవీవ్‌లోని సైబర్ కమాండ్ సెంటర్లు, సైనిక పారిశ్రామిక మౌలిక వసతులు, ఏఐ పరిశోధన కేంద్రాలు ఉన్నాయి.

ఇరాన్ వరుసగా ప్రయోగించిన క్షిపణులను అడ్డుకున్నామని, ప్రతిగా ఇరాన్ పశ్చిమ ప్రాంతంలోని సైనిక స్థావరాలపై దాడులు చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది.

అమెరికా దాడుల అనంతరం తమ గగన తలాన్ని మూసివేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది.

ఇరాన్‌లోని డెజ్‌ఫుల్ విమానాశ్రయంలో ఎఫ్–5 విమానాలను ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇస్ఫహాన్ విమానాశ్రయంతోపాటు మరికొన్ని ప్రాంతాలపై దాడులు చేశామని తెలిపింది.

అమెరికా దాడితో ఇరాన్‌లోని ఫోర్డో అణు కేంద్రంలో ఏర్పడిన రంధ్రాలు.

వీటిలోంచి దూసుకెళ్లి బంకర్ బస్టర్ బాంబులు నేల లోపల విస్ఫోటం కలిగిస్తాయ

**అమెరికా దుస్సాహసానికి బదులిస్తాం –ఇరాన్**

తమ దేశంతో యుద్ధాన్ని అమెరికానే ప్రారంభించిందనే విషయాన్ని యావత్ ప్రపంచం గుర్తుంచుకోవాలని ఇరాన్ విదేశాంగశాఖ ప్రకటించింది. మారణ హోమానికి పాల్పడే, అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా నడుచుకునే ఇజ్రాయెల్‌కు ఆ దేశం అండగా నిలుస్తోందని ఆరోపించింది. మూడు అణు స్థావరాలపై అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ విదేశాంగశాఖ సుదీర్ఘ ప్రకటన విడుదల చేసింది. అమెరికా సైన్యం దుస్సాహసానికి తమ సర్వశక్తులతో బదులిస్తామని వెల్లడించింది. దేశ భద్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం తలవంచకుండా పోరాటాన్ని కొనసాగిస్తామని తేల్చి చెప్పింది.

ఇరాన్‌లోని అణు స్థావరాలపై అమెరికా దాడుల గురించి చర్చించేందుకు భద్రతా మండలి అత్యవసర సమావేశాన్ని నిర్వహించాలని ఐక్యరాజ్య సమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావని డిమాండు చేశారు. ఇరాన్‌పై అమెరికా దాడులు నీచమైనవి, చట్ట వ్యతిరేకమైనవని ఆయన ఆరోపించారు. రెండు వర్గాలు వెనక్కితగ్గి శాంతి చర్చలకు సిద్ధం కావాలని 27 దేశాల ఐరోపా కూటమి (ఈయూ) పిలుపునిచ్చింది. ప్రస్తుత పరిస్థితులపై ఈయూ విదేశాంగ మంత్రులు చర్చించారు. అందరూ శాంతించాలని బ్రిటన్ సూచించింది.

ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడులను ఇరాన్ ఆటమిక్ ఎనర్జీ ఆర్గనైజేషన్ ధ్రువీకరించింది. అయితే తమ అణు కార్యక్రమం ఆగబోదని స్పష్టం చేసింది.

దాడులు జరిగిన 3 ప్రాంతాల్లో రేడియోధార్మికత వెలువడలేదని అంతర్జాతీయ అణు శక్తి సంస్థ ప్రకటించింది.

**అతి పెద్ద రెడ్‌లైన్‌ను అమెరికా దాటింది –ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ**

అణు చర్చలకు ఇక తావే లేదు. మా దేశానికి తనను తాను రక్షించుకునే హక్కుంది. తదుపరి దారుణ పరిణామాలకు అమెరికాలోని అరాచక ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సిందే. మా అణు స్థావరాలపై దాడులు చేయడం ద్వారా అతి పెద్ద రెడ్‌లైన్‌ను అమెరికా దాటింది. నేను రష్యా రాజధాని మాస్కోకు వెళ్తున్నా. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో చర్చిస్తా.

## కాకా స్ఫూర్తితో పనిచేస్త ..పేదల సంక్షేమానికి కృషి చేస్త

- మొదటి పేజి తరువాయి

నిధుల కోసం కృషి చేస్తానని చెప్పారు. మాలలకు రిజర్వేషన్లు పెంచాలని అసెంబ్లీలో ప్రస్తావించానని, బడ్జెట్‌లో ఎస్సీలకు 20 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరానని తెలిపారు. ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జాతీయ షెడ్యూల్ కులాల, హక్కుల పరిరక్షణ సంఘం, దళిత, కార్మిక, ఉద్యోగ సంఘాల నేతలు మంత్రి వివేక్‌ను సన్మానించారు. అంతకుముందు పటాకులు పేలుస్తూ, బ్యాండ్‌మేళంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ.. తనకు కార్మిక శాఖ రావడం ఆనందంగా ఉందన్నారు. ఎస్సీ ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. "మాల ఉద్యోగులకు వేదిక లేదు. ఈ కార్యక్రమం చేపట్టిన సూర్యకరణ్‌కు కృతజ్ఞతలు. జాతి అభివృద్ధి కోసం కాకా వెంకటస్వామి ఎంతో కృషి చేశారు. ఈ మీటింగ్‌లో ఎంతో మంది ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.

పేదలకు అండగా ఉంటూ, నిరంతరం వాళ్లకు అందుబాటులో ఉండాలని కాకా చెప్పేవారు. మంత్రి పదవి వచ్చినా గతంలో ఉన్నట్టే అందరికీ అందుబాటులో ఉంటాను" అని చెప్పారు. "మాల కమ్యూనిటీ అభివృద్ధి కోసం అందరూ ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాలి. అప్పుడు మిగతా కమ్యూనిటీల లాగే మన కమ్యూనిటీ కూడా మరింత బలోపేతం అవుతుంది. మనదాంట్లో చాలా సంఘాలు ఉన్నాయి.

అవన్నీ ఒక్కతాటి పైకి రావాలి. గతంలో నేను ఎంతో కష్టపడి పరేడ్ గ్రౌండ్‌లో మాలల ఆత్మగౌరవ సభ నిర్వహించాను. అది గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ మీటింగ్ నా రాజకీయ జీవితంలో పెద్ద రిస్క్ అని అనిపించింది. అయినప్పటికీ భయపడకుండా ముందుకెళ్లాను. నా బలం ఏంటో నాకు తెలుసు" అని తెలిపారు.

**కాకా.. గొప్ప నాయకుడు: జేబీ రాజు**

కాకా వెంకటస్వామి.. గొప్ప నాయకుడు అని ఆలిండియా దళిత సేవ అధ్యక్షుడు జేబీ రాజు అన్నారు. ఆయన లక్షలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించారని గుర్తు చేశారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పేరు ప్రఖ్యాతలు పొందిన నేత అని కొనియాడారు. తనకు బీహెచ్ఈఎల్‌లో కాకా తొలిసారి పరిచయం అయ్యారని, అప్పటి నుంచి ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు.

"గతంలో కాకా కార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తే.. ఇప్పుడు ఆయన కుమారుడు వివేక్ కూడా కార్మిక శాఖ మంత్రిగా పని చేస్తున్నారు. కాకా స్ఫూర్తితో వివేక్ ముందుకెళ్తున్నారు. ట్రస్టు ఏర్పాటు చేసి పెద్దపల్లి, మంచిర్యాల, చెన్నూరు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు" అని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ నియంతలా వ్యవహరించారని.. కార్మికులు, రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యలు చెప్పుకుందామంటే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

**మాదిగ దండోరా ఆధ్వర్యంలో సన్మానం..**

మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌ను ఆదివారం మాదిగ దండోరా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగ దండోరా నేత సతీశ్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మైనింగ్‌లో దళితులకు అవకాశం ఇవ్వాలని కోరారు. "ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాకారమైంది. ఎస్సీలకు నాలుగు మంత్రి పదవులు, స్పీకర్ పదవి ఇచ్చారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం" అని తెలిపారు.

## సింగయ్య మృతి కేసులో ఏ2గా జగన్

- మొదటి పేజి తరువాయి

ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బీఎన్ఎస్‌లోని సెక్షన్ 106 (1) కింద కేసు నమోదు చేశారు. తాజాగా వెలుగులోకి వచ్చిన వీడియో ఫుటేజీలలో సింగయ్య.. జగన్ వాహనం కిందే పడి మృతిచెందినట్లు వెల్లడవడంతో పోలీసులు ఈ కేసులో సెక్షన్లు మార్చారు. తెలిసీ మరణానికి కారణమయ్యారని బీఎన్ఎస్‌లోని 105, 49 సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. వాహనం నడిపిన డ్రైవర్ రమణారెడ్డిని ఇదే కేసులో ఏ1గా చేర్చారు. ఏ3గా జగన్ వ్యక్తిగత కార్యదర్శి కె.నాగేశ్వరరెడ్డి, ఏ4గా వైవీ సుబ్బారెడ్డి, ఏ5గా పేర్ని నాని, ఏ6గా విడదల రజిని తదితరులను చేర్చారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం రాత్రి విలేకరుల సమావేశం నిర్వహించి వెల్లడించిన వివరాల ప్రకారం

**50 వాహనాలతో కాన్వాయ్**

"18న మాజీ సీఎం జగన్ తాడేపల్లి నుంచి రెంటపాళ్లలో విగ్రహావిష్కరణకు వెళ్లడానికి కాన్వాయ్‌లోని 11 వాహనాలతో పాటు 3 వాహనాలకు అనుమతి ఇచ్చాం. కానీ, ఆ నిబంధనలకు విరుద్ధంగా ఆయన తాడేపల్లి నుంచి 50 వాహనాల్లో బయల్దేరారు. నల్లపాడు పోలీసుస్టేషన్ పరిధిలోని ఏటుకూరు బైపాస్ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద సింగయ్యను జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో గాయపడిన సింగయ్యను రోడ్డుపక్కన పడుకోబెట్టినట్లు సమాచారం రావడంతో 108లో ఆసుపత్రికి తరలించాం. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సింగయ్య భార్య లూర్థుమేరీ ఫిర్యాదు మేరకు 106(1) సెక్షన్ కింద కేసు నమోదు చేశాం. దర్యాప్తులో భాగంగా ఆ రోజు జరిగిన ఘటనకు సంబంధించి వీడియో, సీసీ కెమెరా, డ్రోన్ వీడియోల ఫుటేజీలు పరిశీలించడంతో పాటు ప్రత్యక్ష సాక్షులను విచారించాం. మాజీ సీఎం జగన్ వాహనం ఫార్చూనర్ చక్రం కింద సింగయ్య పడిపోవడం, చక్రం అతనిపై ఎక్కుతున్నట్లుగా వీడియో ఆధారం దొరికింది. లభించిన ఆధారాలను సాంకేతిక పరిజ్ఞానంతో పరిశీలించి కేసుకు అదనంగా సెక్షన్లు చేర్చాం" అని ఎస్పీ వివరించారు. కేసులో నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఘటన రోజు సమాచారం మేరకు వివరాలు

ఘటన జరిగిన రోజు వేరే వాహనం ఢీకొన్నట్లు ఎలా చెప్పారన్న విలేకరుల ప్రశ్నకు.. ఆ రోజు ఉన్న ఆధారాల ప్రకారం చెప్పామని, దర్యాప్తులో వచ్చే అంశాల ఆధారంగా వివరాలు వెల్లడైతే వివరిస్తానని ఆ రోజే చెప్పానని ఎస్పీ వివరించారు. ఆ రోజు తన దగ్గర ఉన్న సమాచారం మేరకు మాత్రమే చెప్పానన్నారు. విచారణ తర్వాత స్పష్టత ఇస్తానని అప్పుడే చెప్పానన్నారు. దేవినేని అవినాష్ అనుచరుడి వాహనమంటూ ఎలా చెప్పారని ప్రస్తావించగా.. తాను అలా చెప్పలేదన్నారు. జగన్ ప్రయాణిస్తున్న వాహనమే ఢీకొందా.. లేక వేరే వాహనం తగిలి జగన్ ప్రయాణిస్తున్న వాహనం కింద సింగయ్య పడ్డారా? అన్న విలేకరుల ప్రశ్నకు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి సమాధానమిస్తూ.. ప్రస్తుతం ఉన్న సాక్ష్యాధారాల మేరకు వివరాలు చెప్పామని మరింత లోతైన విచారణ చేపడుతున్నామని తెలిపారు.

## ఎర్రజెండా చూస్తే బీజేపీ నేతలు భయపడుతున్నారు..

- మొదటి పేజి తరువాయి

నిలిపివేయాలనీ డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు భావజాలం ఉన్న మావోయిస్టులు అరణ్యం వీడి మాతో కలిసి రావాలనీ పిలుపునిచ్చారు. వామపక్ష వాదులందరూ ఒక్కతాటిపైకి వస్తే బీజేపీ కి ప్రత్యామ్నాయంగా ఎదుగుతామన్నారు. ఢిల్లీలోని ఎర్రకోటపై ఎర్రజెండాను ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పెద్దలు మతం, కులం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తున్నారనీ విమర్శించారు.

## క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి సహకరిస్తాం

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## మరో నీటి ఉద్యమం చేస్తే తప్ప జలదోపిడీ ఆపలేం

- మొదటి పేజి తరువాయి

మరోసారి తెలంగాణ జలదోపిడీకి గురికాబోతోందని ఆరోపించారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి కృష్ణాజలాలను దోచుకుపోతే.. నేడు చంద్రబాబు గోదావరి జలాలను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, తెదేపా రెండూ తెలంగాణకు ద్రోహం చేసిన పార్టీలేనని విమర్శించారు. రాష్ట్రాన్ని మరోసారి కరవు కోరల్లోకి నెట్టేలా రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతోందన్నారు. మన నీటిని మనం వాడుకోవడానికి చంద్రబాబు అనుమతి అవసరమా అని ప్రశ్నించారు. భాజపాకు ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే బనకచర్ల రూపంలో చంద్రబాబుకు గోదావరి నీటిని దోచిపెట్టి ప్రజలకు తిరుగు బహుమతి ఇస్తున్నారని విమర్శించారు. తెలంగాణ హక్కుల్ని ఆంధ్రాకు తాకట్టుపెడితే కేసీఆర్ చూస్తూ ఊరుకోబోరని చెప్పారు. మోదీ, చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుట్రలను తిప్పికొట్టి రాష్ట్ర హక్కులను కాపాడటంలో భారాస ముందుంటుందని తెలిపారు.

## 'కాళేశ్వరం'పై భాజపా విధానం మారదు

- మొదటి పేజి తరువాయి

మాట్లాడినా తప్పేనని పేర్కొన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని గతంలోనే ప్రధాని మోదీ చెప్పారు. ఆధారాలు లేకుండా ప్రధాని మాట్లాడరు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ.. ప్రస్తుతం కేంద్ర మంత్రి హోదాలోనూ నా స్టాండ్ మారదు. భాజపా నిర్ణయమే నా నిర్ణయం' అని స్పష్టం చేశారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "కూలిపోయే ప్రాజెక్టుకు కొందరు జాతీయ హోదా ఇవ్వాలని కోరుతుండటం హాస్యాస్పదం. నదులకు నడకలు నేర్పానని చెప్పిన కేసీఆర్... కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పుడు ఎందుకు మాట్లాడటంలేదు. ఈ ప్రాజెక్టులో నీరు ఉన్నప్పుడు, ప్రస్తుతం పండిన పంటల వివరాలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ మాటలేమ య్యాయి?"కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మయమైందని, సీబీఐ విచారణ జరపాలని గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయి? ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీబీఐ విచారణను ఎందుకు కోరడంలేదు. కేసీఆర్ కుటుంబాన్నివదిలిపెట్టి కొందరు అధికారులను బలి చేయాలని ప్రభుత్వం చూడటం దుర్మార్గం. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేనందునే డిజైన్ మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పడం పచ్చి అబద్ధం. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)పై బురదజల్లడం సరికాదు. కాంగ్రెస్, భారాస కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. కేసీఆర్‌కు రేవంత్ రక్షణ కవచంలా మారారు. ఆయనపై ఎన్ని కేసులు పెట్టినా అరెస్ట్ మాత్రం చేయడం లేదు. మేము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. అవినీతికి మాత్రమే. రాష్ట్ర ప్రభుత్వంతో పనిలేకుండా సీబీఐ విచారణ జరిపే అవకాశముంటే కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో దోషులను జైల్లో వేసేవాళ్లం" అని బండి సంజయ్ చెప్పారు. సమావేశంలో మాజీ మేయర్ సునీల్‌రావు, భాజపా జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాల విషయంలో ఉక్కుపాదం మోపాం

- మొదటి పేజి తరువాయి

ఉన్న ప్రజా పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విషయంలో విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొచ్చామని... ఏ విషయంలోనైనా క్వాలిటి విషయం రాజీపడమంటూ... పేదలు.. రైతుల అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. రాజకీయాలకి అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నామని మంత్రి శ్రీధర్? బాబు తెలిపారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్

- మొదటి పేజి తరువాయి

అవతరించిన తెలంగాణ రూ.లక్షల కోట్ల అప్పులపాలైంది. కేసీఆర్‌ను వద్దనుకొని సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. గడిచిన ఏడాదిన్నరలో ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ వమ్ము చేసింది. అప్పులు ఇచ్చేవారు లేరని, తనను నమ్మేవారు లేరని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారు. కేంద్రం తెలంగాణకు ఇచ్చిన రూ.వేల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. రాష్ట్రంలో జాతీయ రహదారులు అమెరికాను తలదన్నేలా ప్రపంచస్థాయిలో ఉన్నాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ లాంటి సాహసోపేత ఆపరేషన్లు చేపట్టారు. తెలంగాణకు మేలు జరిగి, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే ప్రధాని మోదీ నేతృత్వంలో భాజపాతోనే సాధ్యం. ఈటల రాజేందర్ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా ఎంపీగా ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్నారు" అని కిషన్‌రెడ్డి అన్నారు. రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్

## ఏజెన్సీలో వసుధ సేవలు మరువలేనివి.

● భద్రాచలం సీఐ నాగరాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),జూన్ 22,** ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మరువలేనివి అని భద్రాచలం సిఐ నాగరాజు అన్నారు. భద్రాచలంలో వసుధ ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి జారీ చేసిన చెక్కులను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం కు చెందిన ఎం ప్రసాద్ కు రూ 5 వేల చెక్కు తో పాటు శ్రావణి కి రూ .10000 చెక్కును సీఐ నాగరాజు వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు లు అందజేశారు. అదేవిధంగా పాల్వంచకు చెందిన ఎండి షఫీయా కు రూ.10,000 చెక్కును అందించారు. అనంతరం సీఐ నాగరాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన భద్రాచలం ఏజెన్సీలో వసుధ ఫౌండేషన్ విద్యా , వైద్య రంగాలకు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందినవారు తాము ఎదుర్కొంటున్న సమస్యను వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజు దృష్టికి తేవడంతోనే ఆయన వారి పరిస్థితి గమనించి అప్పటికప్పుడు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తు లో సైతం వసుధ ఫౌండేషన్ ఇదే రీతిలో తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

## గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 22,**తేదీ 23 జూన్ 25 సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యల కు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.ద

## అరూరు పాల సంఘం చైర్మన్ గా నిమ్మల స్వామి ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 22.** భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామంలో పాల సంఘం ఎన్నికలు నిర్వహించారు నూతన చైర్మన్ గా నిమ్మల స్వామిని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టేడి,జనార్దన్ రెడ్డి, నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్,అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి,మాజీ సర్పంచ్ జినుకల దానయ్య,సింగిల్ విండో డైరెక్టర్ ఆవులస్వామి, మత్స్యగిరిగుట్ట ధర్మకర్త బండి రవికుమార్, ఆవుల అంజయ్య, కోయగుర మధు, సింగనబోయిన కృష్ణ,పాల సొసైటీ మాజీ చైర్మన్లు రెబ్బస్ సత్యనారాయణ, జకిడి నర్సిరెడ్డి, డైరెక్టర్లు,బుర్ర శ్రీశైలం, పెద్దిటి మురళీధర్ రెడ్డి,రెబ్బస్,సత్తయ్య,, వల్లపు హరికృష్ణ, చాడ అండాలు, ధోతి చంద్రమ్మ, గొడ్డడి కిష్టయ్య, మేడిగ చంద్రయ్య,ఎలక్షన్ ఆఫీసర్ గా పైళ్ల బూసి రెడ్డి, పురుమ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు,

# నిరుద్యోగ భృతి ఇవ్వాలి...







● డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు...
● పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ములకలపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 22,**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా కాలయాపన చేస్తుందని పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం ములకలపల్లి లో ప్రగతిశీల యువజన సంఘం మండల జనరల్ కౌన్సిలింగ్ సభలో ఆయన మాట్లాడరు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా, ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు.కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పాలన రెండేళ్ల పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని,నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలి అని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు.దేశంలో కోట్లాదిమంది యువకులు,ఉపాధి లేక రోడ్ల పై నిరాశలై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం,రైతు సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ...మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది. యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యవసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారని, పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభ కు ఓరుగంటి శీను,వగెల వెంకటేష్ అధ్యక్షత నిర్వహించగా సంఘ మండల కార్యదర్శి పదం లక్ష్మణ్ రావు అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.సంఘ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఈసం అశోక్,పద్దం లక్ష్మణ్ రావు లను ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారి కొర్రం సాయి,ఉపాధ్యక్షులుగా వగ్గేలా వెంకటేష్,సహాయ కార్యదర్శిగా కీసరి బాబురావు,సభ్యులుగా పోడియం కిరణ్ కుమార్,తెలం సోమయ్య మడకం రాజు,ఊకే ఆదినారాయణ,సవాళ్ల శివ తదితరులను కమిటీలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సభలో యువతరాన్ని ఉద్దేశి సిపిఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,సిఎల్సి జిల్లా కమిటీ సభ్యులు బండారు నాగేంద్రబాబు,పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు కల్లూరి పద్మ,నూప సరోజిని యువకులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ వై ఎల్ నాయకులు ఈసం శివ,తానం రాజకుమార్ ఈసం బాలరాజు,ఈసం విజయ్ మరియు కారం బాలరాజు గడ్డం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సోమదెవరపల్లి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటి ఎన్నిక.





**సి కె న్యూస్ జూన్ 22 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయుటలో భాగంగా ఈరోజు ధర్మసాగర్ మండల కేంద్రంలోని సోదేవరపల్లి గ్రామంలో గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల ఇంచార్జ్, ఎమ్మార్పీఎస్ మండల కో,ఇంచార్జి కొట్టె శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు కుక్క పౌలు మాదిగ, నమిండ్ల ప్రభుదాస్ మాదిగ, గబ్బెట శ్రీనివాస్ మాదిగ, ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగినది. జెండా గద్దె నిర్మాణం కోసం ముగ్గు పోసి నిర్మాణం చేపట్టడమైనది.గౌరవ అధ్యక్షులు, గబ్బెట శ్రీనివాస్ మాదిగ(అధ్యక్షులు, నమిండ్ల సుమన్మాదిగ, అధికార ప్రతినిధి గబ్బేట అరవింద్ మాదిగ, తదితరులను ఎన్నుకోడం జరిగినది.ఉపాధ్యక్షులు కుక్క చార్లెస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కుక్క శ్రీనివాస్ మాదిగ,ప్రచార కార్యదర్శి కుక్క అశోక్ మాదిగ, సహాయ కార్యదర్శి కుక్క శ్రీనివాస్ మాదిగ,
సలహా దారులు గబ్బేట ప్రేమ్ మాదిగ,కమిటీ మెంబెర్స్ గబ్బెట రవి మాదిగ గబ్బేట బాలరాజు, కుక్క ప్రవీణ్, కుక్క నవీన్, ఎన్ అరుణ్,కుక్క రాజేష్,కుక్క మహేష్,కుక్క సుకుమార్,తదితరులను ఎన్నుకోవడం జరిగింది .

## సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి జిల్లా వ్యవసాయ భూములకు సాగునీరు త్రాగునీరు అందించాలి,

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా,

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అశ్వాపురం ప్రతినిధి, (సాయి కౌశిక్),** అశ్వాపురం ఎడెల్లి శ్రీను, రాయపూడి రాజేష్, తెల్లం వెంకటరమణ, అధ్యక్షతన జరిగిన జరిగిన మండల 20వ సభల్లో ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ భూములకు నీరు అందించిన తర్వాతనే బయటకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు,ప్రశ్నించే కమ్యూనిస్టుల పై నరేంద్ర మోదీ, అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని దేశ సంపదను మోడీ అమిత్ షా దోచుకుంటున్నారని, మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు అలాగే, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ
పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, నారాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సైరెడ్డి పుల్లారెడ్డి, కమటం వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మి కుమారి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, సిపిఐ మండల నాయకులు, అనంతనేనీ సురేష్, అనంతనేనీ శేఖర్, మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, కమటం సురేష్, అక్కెనపల్లి నాగేంద్రబాబు, దండి నాగేష్, సర్వకృష్ణ, ఏడెల్లి కమలాకర్, చెలికాని శ్రీనివాస్, రెడ్డిబోయిన వెంకన్న, మల్లబోయిన లింగయ్య, తేజావత్ జయమ్మ, తురక అచ్చమ్మ, బెజ్జనబోయిన నాగమణి, తదితరులు పాల్గొన్నారు,



## వేములకొండలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. ఎమ్మెల్యే సహకారంతో.

● గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 22.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల నాయకులు లబ్ధిదారులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవడం పేద ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు, ఇళ్ళు మంజూరు అయిన ప్రతి ఒక్కరు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని విడతల వారిగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఐదు లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో మొదటి విడతగా 27 ఇళ్ల మంజూరు అయ్యాయని చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ 200 యూనిట్ల లోపు ఇండ్లకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ పేదలకు సన్న బియ్యం పంపిణీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనేక పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ మండల కో- ఆప్షన్ మాజీ మెంబర్ ఎస్.కె రసూల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం కార్యదర్శి ఏనుగుల నరసింహ కాడిగళ్ల లింగయ్య కాడిగళ్ల రమేష్ కోయగూర రామ్ మల్లు వడ్డబోని మల్లయ్య వీరమల్ల లక్ష్మణ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పగిళ్ల సునీత వడ్ల శంకరమ్మ గుండు సరిత పులిపలుపుల అర్చన తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి
- ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -22:**అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ఆదివారం మంత్రి, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద 4 కోట్ల రూపాయలతో ఖమ్మం - మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం - సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు కోటీ 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమల్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట డొంక వరకు కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంవత్సరంన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాతంపల్లి ముద్దుబిడ్డ పల్లెర్ల నిరంజన్ రెడ్డి కి గౌరవ డాక్టరేట్



**సీకే న్యూస్ జూన్ 22 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండలం స్థానిక క్యాతంపల్లి గ్రామం నిరంజన్ రెడ్డికి

కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కేటిపిపి లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ గా పనిచేస్తున్న ప్రముఖ కవి, రచయిత పల్లెర్ల నిరంజన్ రెడ్డికి 2025 సంవత్సరానికి గాను డాక్టరేట్ ఆఫ్ లిటరేచర్ గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ విషయాన్ని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జి హెచ్ టి యు అంతర్జాతీయ యూనివర్సిటీ యూఎస్ఏ ప్రకటించింది. హైదరాబాదులోని జాతీయ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి విజయ్ మోహన్, నిరంజన్ రెడ్డికి డాక్టరేట్ ఆఫ్ లిటరేచర్ అవార్డు ఆహ్వాన పత్రమును అందజేశాడు. ఈ సందర్భంగా గ్లోబల్ హ్యూమన్ పిస్ యూనివర్సిటీ మాట్లాడుతూ సంఘ సేవకులు, రచయితలు, కవులు అత్యంత ప్రతిభవంతులను గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం జూన్ 28న తమిళనాడులోని చెన్నైలో గల భారతీయ విద్యా భవన్లో జరిగే స్నాతకోత్సవంలో నిరంజన్ రెడ్డికి ఈ హనరారి, డాక్టరేట్ ఆఫ్ లిటరేచర్ అవార్డులు ప్రదానం చేయనున్నారు ఈ స్నాతకోత్సవానికి అంతర్జాతీయ స్థాయిలో సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని యూనివర్సిటీ తెలియజేసింది. నిరంజన్ రెడ్డి అత్యుత్తమ కృషి విజయాలకు గుర్తింపుగా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీకి అడ్వైజరి బోర్డు క్షుణ్ణంగా పరిశీలించి ఈ గౌరవ డాక్టరేట్ను ఆమోదించినట్లు తెలిపింది, సమాజానికి ఆయన చేసిన అసాధారణ కృషికి ప్రశంసిస్తూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందించడం సంతోషంగా ఉన్నదని జి హెచ్ పి యు, యు ఎస్ ఏ వ్యవస్థాపక చైర్మన్ పేర్కొన్నారు.ఐ

# రైతుల ఖాతాల్లో 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ৷৷% జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -22:**రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 3 లక్షల 26 వేల 349 మంది రైతులకు 373 కోట్ల 82 లక్షల 71 వేల 666 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చందనవెల్లి గ్రామంలో బీసీ సేన నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- షాబాద్ మండలం బీసీ సేన ఉపాధ్యక్షులు మేకల బాలరాజ్ ఆధ్వర్యంలో
- స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపరచాలి
- బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ వెల్లడి
- గ్రామ అధ్యక్షుడిగా చాకలి శ్రీశైలం ఉపాధ్యక్షులుగా గడీల మహిపాల్ ప్రధాన కార్యదర్శిగా కావలి మల్లేష్
- యువజన కమిటీ అధ్యక్షులుగా చిప్పలపల్లి శ్రీశైలం ఉపాధ్యక్షులుగా గుడాల శివ ల నియామకం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వు సుధాకర్





**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 22:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వు సుధాకర్ పాల్గొన్నారు కమిటీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బీసీలు సామాజికంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి సాధించాలంటే గ్రామస్థాయి నుంచి బీసీల ఐక్యమత్యం చాలా అవసరం ఉన్న ప్రపంచ జనాభాలో 60 నుంచి 70 వరకు బీసీలు ఉన్నప్పటికీ రాజ్యాధికారానికి దూరంగా బీసీలు ఉన్నారు ఆధిపత్య పోరువాలనే బీసీ లు అన్ని రంగాలలో వెనుకబడుతున్నారు అందుకే బీసీలకు అండగా ఆర్ కృష్ణ అన్న ఆధ్వర్యంలో బర్క కృష్ణన్న నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి బీసీలను బలోపేతం చేస్తున్నామన్నారు అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ను అమలు చేసి ఎన్నికలు జరిపాలన్నారు లేని పక్షంలో బీసీ సేన ఉద్యమిస్తుందని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల వెంకటేష్ షాద్నగర్ అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి కార్యదర్శి చంద్రశేఖర్ నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింలు బిసి సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి ప్రధాన కార్యదర్శి గోపాల్ గ్రామ పెద్దలు స్వామి మాజీ సర్పంచ్ బోకుల లింగం పెదవేడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ బీసీ సేన నాయకులు రాఘవాచారి పి మల్లేష్ వెంకటేష్ వడ్ల మల్లేష్ గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

- శివశక్తి ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ యజమాని పవన్ కుమావత్
- శ్రీకృష్ణ గోశాలకు ఒక లారీ లోడు కుట్టి దానం



**సి కే న్యూస్ షాద్ నగర్ :జూన్ 22:**గోవుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పట్టణానికి చెందిన శివశక్తి ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాప్ యజమాని పవన్ కుమావత్ అన్నారు. ఆదివారం సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీకృష్ణ గోశాలలోని గోవులకు ఆయన ఒక లోడ్ కుట్టి పశుదాన పంపిణీ చేశారు. 90 వేల విలువగల 7.5 టన్నుల కుట్టిని పశువులకు అందజేశారు. ఈ సందర్భంగా పశువులకు కుట్టి దానం చేసిన పవన్ కుమావాత్ కి దేవాలయ కమిటీ తరపున మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఐ

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 13,17,19 బాల బాలికల చదరంగం పోటిల ఎంపికలు





**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 22:**మహబూబ్ నగర్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఎ ఆర్ చెస్ అకాడమీ, కృష్ణ నగర్, భగీరాథ కాలనీ లో ఈ నెల 22 అదివారం నాడు జరిగిన మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అండర్ 13 మరియు అండర్ 17 మరియు అండర్ 19 బాలికలు మరియు బాలుల చందరగా పోటీలు నిర్వహించిన్నారు.అధిక సంఖ్యలో పాలొగొన్నా చందరగా క్రీడాకారులు అండర్ 13 విభాగలో బాల బాలికలు గురు చరణ్, కిరిటి, శ్రీ లిఖిత్, శ్రీ హర్షుత్, లాస్య శ్రీ, లక్ష్మి ప్రదీప్, కావ్య శ్రీ, ఈశ్విత మరియు అండర్ 17 బాల బాలికల హవీష్ రెడ్డి, సాయి సుశాంత్, భావిక్, గురుచరణ్, అపూర్వ మిత్ర మరియు అదేవిధంగా 19 బాల బాలికల విభాగంలో హవీష్ రెడ్డి, భావిక్, గురుచరణ్, అపూర్వ మిత్ర గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి చదరంగ పోటీలకు ఎంపిక చేయడం జరిగింది.ఈ నెల జిల్లా స్థాయి చదరంగ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా చెస్ కార్యదర్శి మంగ్యం, చీఫ్ ఆర్బిటర్ వానరసి జగన్, హేమంత్, భాస్కర్, రాజేశ్వర్,చెస్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు,తదితరులు పాలొగొన్నారు.

# గత మూడేళ్లుగా ఇదే మా బాధ.

- "సి సి రోడ్డు కొరకు ఎదురుచూపులు."
- "రోడ్డుతోనే తిరిగి వస్తామని మాటిచ్చి, వెళ్లిన కార్యకర్తలు.!"
- "కాంగ్రెస్ పాలనలో పాద నడకకు ఇకనైనా మార్గం దొరికేనా.!"





**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మినీ గ్రామ పంచాయతీ పరిధిలో గల. రంగరాజపురం కాలనీకి ఆనుకొని ఉన్నటువంటి బుడగ జంగాలి గ్రామస్తులు గత కొన్ని ఏళ్లుగా, వారి సమస్యల మేరకు సంబంధిత అధికారులకు ఎన్నో మార్లు ఫిర్యాదు పెట్టుకున్న అధికారులు వారి ఫిర్యాదును పట్టించుకోకపోవడంపై విసుగు చెందిన గ్రామస్తులు అంతా కలిసి... ఇటీవల వెంకటాపురం - వాజేడు మండల కేంద్రాలలో నియోజకవర్గ ఎమ్మెల్యే పర్యటించబోనున్నారు అనే విషయాన్ని గమనించిన బుడగ జంగాలి గ్రామస్తులు అంత కలిసి. వారి సమస్యను నియోజకవర్గ నాయకులకు విన్నవించుకున్నారు.. ఇటీవల నూతనంగా మండల కేంద్రాలలో మంజూరు కానున్న సిసి రోడ్ల జాబితాలో బుడగ జంగాలి గ్రామానికి సి సి రోడ్డు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వారి హస్తాలను జోడించి హస్తం ప్రభుత్వాన్ని వేడుకున్నారు..

# ఉండాల్సిన గ్రామంలో, లేని మీ సేవలు....

- నడిపేది గ్రామం పేరు పైన.... ఆధార్ కార్డు పైన అడ్రస్ మున్సిపాలిటీ పరిధిలో. ఇదెక్కడి విడ్డూరం....




**పెబ్బేర్ మున్సిపాలిటీ జూన్ /22 ( సి కే న్యూస్)**పెబ్బేర్ పట్టణ గ్రామంలో మరియు మున్సిపాలిటీ సమీపంలో గాని ప్రభుత్వం ఆదేశాల అనుసారంగా ఏ గ్రామానికి ఆ గ్రామం మీ సేవలో ప్రజల కోసం అందుబాటులో ఉంచారు. కానీ ప్రభుత్వాన్ని మోసం చేసుకుంటూ ఆధార్ కార్డు పై ఉన్న అడ్రస్ వేరు అయినా, పక్కన గ్రామం కి సంబంధించిన మీ సేవను మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్నాయి. దీనివలన ప్రజలు ఇబ్బంది గురవుతున్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోగలరని కోరుచున్నారు....

# పల్లెర్ల గ్రామంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పలు కుటుంబాలను ఓదార్చారు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంపల్లెర్ల గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు. అనంతరం ద్విచక్రవాహనం ప్రమాదంలో గాయాలపాలైన మేడి ఆనంద్ ను పరామర్శించి 5000 రూపాయలను, ఎదుల్లా రఘుపతి రెడ్డి పరామర్శించి 5000 రూపాయలను వారికీ ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే మంగ జానయ్య ఇటీవల కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచర్ షాపునీ సందర్శించారు.కొన్నిరోజుల క్రితం ద్విచక్ర వాహనం కారు ను ఢీకొట్టిన ప్రమాదంలో సాంగపక నవీన్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మాదిగల కుల దైవం శ్రీ మాత రేణుక ఎల్లమ్మ దేవాలయంన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,మాజీ సర్పంచ్లు భాషబోయిన ఉప్పలయ్య, లగ్గాని రమేష్ నాయిని నర్సింహా రెడ్డి, గానగాని మాధవి మల్లేష్, పల్లెర్ల మాజీ ఎంపీటీసీ మేడి లక్ష్మిరామ లక్ష్మయ్య,మహిళ విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ రెడ్డి,సింగారం మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ,జిల్లా బిఆరేస్వి కోఆర్డినేటర్ ప్రవీణ్ రెడ్డి,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి శ్రీనివాస్,నాయకులు అంబోజు నాగయ్య ,మంగ శ్రీనివాస్,నాతి మల్లికార్జున్,జన్నపాల శేఖర్,యాట మల్లేష్,దండు నవీన్,ఎండి హైమాద్,లోడి ప్రదీప్, ఉదేశ్,శశి,మధు,క్రాంతి, హరికిషన్,భాను,నవీన్,సూశాంత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీలో పని చేసే వ్యక్తి బైక్ దొంగతనం జరిగిన పట్టించుకోని యాజమాన్యం

సి కే న్యూస్

ఫుల్ సెక్యూరిటీ ఉన్న బైక్ మాయం ప్రశ్నిస్తే మాకేం తెలుసు అంటూ యాజమాన్యం దభాయింపు

షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రయాగ్ కన్స్యూమర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు 6/5/2025/తేదీన తన బైకును ఉదయం పార్కింగ్ లో ఉంచి పనికి లోపలికి వెళ్ళి తిరిగి సాయంత్రం వచ్చి చూచేసరికి బైకు కనిపించకపోవడంతో సెక్యూరిటీ వారిని విచారించి చుట్టుపక్కలవెతకగా బైకు లేదని నిర్ధారణకు వచ్చి కంపెనీ సీసీ కెమెరాలు పరిశీలించగా బైకు పెట్టిన దగ్గర నుండి ఒక వ్యక్తి బైక్ తీసుకొని వెళ్లడం సీసీ కెమెరాల్లో గమనించాడు. నిన్న పోలీసులకు ఫిర్యాదు కూడా చేశాడు. తన బైకు దొంగతనం జరిగి కావస్తున్న ఇప్పటికీ కంపెనీ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మమ్మల్ని ఏం చేయమంటావు అని బాధితులని బైక్ ఇచ్చిన తరువాత మళ్లీ దబాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కంపెనీ ఏదైనా ఒక నిర్ణయం తీసుకోకపోతే . ఇప్పటికైనా యాజమాన్యం కళ్ళు తెరిచి తమ కంపెనీలో పనిచేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి కార్మికుల క్షేమాన్ని కోరుకోవాలని కోరుతున్నా




బైక్ దొంగ దొరికినక బైక్ ఇచ్చరుకాదా అన్ని మభ్యపెట్టాలని చుసిన పోలీసోలు ఇపుడు కంపిని ఇచ్చినవారు బైక్ తీస్తోకున్నారు వెంటనే తాగు చైర్యలు తీసుకోవాలని పోలీస్ వారికీ విజ్ఞప్తి చేస్తున్న

బుగ్గరాజు బైక్ నెంబర్

టీఎస్ 06 ఈ ఏ 6810

## భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో

సి కే న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో సర్వీస్ రోడ్లు నేటికీ నిర్మాణం కాకపోవటం తో బిజెపి ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్లు పర్యటించి సర్వీస్ రోడ్ల వెంట ఉన్న వ్యాపారులను మరియు చిరు వ్యాపారులని కలిసి సమస్యలు తెలుసుకోనైనది

ఈ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే మంత్రి ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సర్వీసు రోడ్ల నిర్మాణ ఆలస్యానికి కారకులు

కేంద్రం 114 కోట్లు విడుదల చేసి నా పనులు నేటికీ ఆలస్యం అవుతున్నవి

సంవత్సరం క్రితం మొదలైన సర్వీస్ రోడ్లు , సర్వీస్ రోడ్డు వెంట ఉన్న డ్రైన్ నిర్మాణం నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని సంబంధాధికారులకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు విన్నదించిన కదలిక లేదు

ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో సర్వీసు రోడ్ల ఎరుకుగా మారి అనేక ప్రమాదాలు జరిగి పోయి కొందరు క్షతగాత్రులుగా మిగిలినారు

పట్టణంలో రోడ్డులో ఉన్న చిరు వ్యాపారులు జీవనోపాధి కోల్పోవుచున్నారు

వారికి వెంటనే సంతలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది

చిరు వ్యాపారుల నుండి ఎలాంటి రుసుములు వసూలు చేయవద్దు

మున్సిపల్ కమిషనర్ గారు ఇలాంటి షరతులు లేకుండా మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న స్థలాన్ని చిరు వ్యాపారులకు ఇచ్చి వినియోగదారులు అందరూ ఒకే చోట అన్ని రకాల వస్తువులు కొనుగోలు చేసే విధంగా సహకరించాలని బిజెపి కోరుచున్నది

ఈ పర్యటనలో చౌటుప్పల్ కు కేంద్ర ప్రభుత్వం అందించిన అధ్యాధునిక దోబుగాట్ల చౌటుప్పల్ మున్సిపల్ లో నిర్మాణానికి కోటీ 50 లక్షలు , మినీ ఫంక్షన్ హాల్ క్లబ్ కు , డి ఆర్ డి ఏ ద్వారా కోటి రూపాయలు , చౌటుప్పల్ నుండి సంగం వరకు రోడ్డు విస్తరణకు 18 కోట్లు , పెద్ద కొండూరు గ్రామపంచాయతీ , మల్కాపురం అంగన్వాడి కేంద్రం , జై కేసారం అంగన్వాడీ కేంద్రం , పీపుల్పాడు మరియు ఇతర గ్రామాలలో స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది

63 పనులకు గాను యాదాద్రి భువనగిరి జిల్లాకు 8 కోట్ల 47 లక్షలు విడుదల చేసింది.

మూడు సంవత్సరాల క్రితం సి ఎస్ ఆర్ పండ్ దివిస్ ద్వారా నాగులకుంట సుందరీకరణకు కోటి 30 లక్షలు కేటాయించిన విషయం ప్రజలకు తెలియజేస్తూ వాటి అవినీతిని వివరించనైనది

అలాగే భారీ వర్షాలు కురిస్తే చౌటుప్పల చెరువు నీరు ఎక్కడినుండి వెళ్లాలి

ఈ సమస్యకు నేటికీ ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ దారి చూపలేకపోతున్నారు

పైగా నీరు ప్రవహించేది స్థలాలను తన అనుయాయుల తో కబ్జా చేయించినారు

మొన్నటి వరకు పరిపాలించిన మున్సిపల్ చైర్మన్ గారు ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేకపోయారు

కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు మాత్రమే వివిధ అభివృద్ధి పనులకు కేటాయించి చేతులు దులుపుకున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక్క రూపాయి తీసుకొచ్చి అభివృద్ధికి ఖర్చు చేయలేదని వివరిస్తూ పట్టణ వ్యాపారులను ప్రజలను చైతన్యం చేయనైనది

ఈ పర్యటనలో దూడల బిక్షం గౌడ్ రమణ గోని శంకర్ కైరం కొండ అశోక్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేశం పోలోజు శ్రీధర్ బాబు రిక్కల సుధాకర్ రెడ్డి దిండు భాస్కర్ ఉబ్బు బిక్షపతి కట్ట కృష్ణ పబ్బు వంశీ యాస అశోక్ రెడ్డి కడారి ఐలయ్య వనం ధనంజయ గోషిక పురుషోత్తం అమృతం దశరథ బడుగు కృష్ణ పబ్బతి శేఖర్ తోకల సాయి బుడ్డ సురేష్ గుండెబోయిన వేణు పాలం అశోక్ ఒంగాల రమాకాంత్ కానుగు కొండల్ ఉష్కాగుల నాగరాజు ఓరగంటి భాను ఎరగోని మల్లేశం బాతరాజు గణేష్ శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## చిరు వ్యాపారస్తులను ఆదుకోవాలి





- సుందరీకరణకు నోచుకోని నాగులకుంట...
- మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న స్థలాన్ని చిరు వ్యాపారస్తులకు కేటాయించాలి..
- సర్వీస్ రోడ్ల వెంట డ్రైనేజ్ నిర్మాణం అస్తవ్యస్తం
- బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన

చౌటుప్పల్. సి కే న్యూస్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వ్యాపారస్తులకు మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని ఆదుకోవాలని బిజెపి పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో సర్వీస్ రోడ్లు నేటికీ నిర్మాణం కాకపోవటంతో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు సర్వీస్ రోడ్లలో పర్యటించి సర్వీస్ రోడ్ల వెంట ఉన్న వ్యాపారులను,చిరు వ్యాపారులని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..

కేంద్రం 114 కోట్లు విడుదల చేసినా పనులు నేటికీ ఆలస్యం అవుతున్నాయన్నారు.

సంవత్సరం క్రితం మొదలైన సర్వీస్ రోడ్లు , సర్వీస్ రోడ్డు వెంట ఉన్న డ్రైన్ నిర్మాణం నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని సంబంధాధికారులకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు విన్నవించిన కదలిక లేదన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో సర్వీసు రోడ్ల ఎరుకుగా మారి అనేక ప్రమాదాలు జరిగి పోయి కొందరు క్షతగాత్రులుగా మిగిలినారని ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టణంలో రోడ్డులో ఉన్న చిరు వ్యాపారులు జీవనోపాధి కోల్పోవుచున్నారన్నారు.

వారికి వెంటనే సంతలో ఉన్న స్థలాన్ని కేటాయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల నుండి ఎలాంటి రుసుములు వసూలు చేయవద్దన్నారు.మున్సిపల్ కమిషనర్ ఎలాంటి షరతులు లేకుండా మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న స్థలాన్ని చిరు వ్యాపారులకు ఇచ్చి వినియోగదారులు అందరూ ఒకే చోట అన్ని రకాల వస్తువులు కొనుగోలు చేసే విధంగా సహకరించాలని బిజెపి నాయకులు కోరారు.

ఈ పర్యటనలో చౌటుప్పల్ కు కేంద్ర ప్రభుత్వం అందించిన అధ్యాధునిక దోబుగాట్ల చౌటుప్పల్ మున్సిపల్ లో నిర్మాణానికి కోటీ 50 లక్షలు,మినీ ఫంక్షన్ హాల్ క్లబ్ కు , డి ఆర్ డి ఏ ద్వారా కోటి రూపాయలు , చౌటుప్పల్ నుండి సంగం వరకు రోడ్డు విస్తరణకు 18 కోట్లు,పెద్ద కొండూరు గ్రామపంచాయతీ , మల్కాపురం అంగన్వాడి కేంద్రం, జై కేసారం అంగన్వాడీ కేంద్రం , పీపుల్పాడు, ఇతర గ్రామాలలో స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని గుర్తు చేశారు.

63 పనులకు గాను యాదాద్రి భువనగిరి జిల్లాకు 8 కోట్ల 47 లక్షలు విడుదల చేసిందని,

మూడు సంవత్సరాల క్రితం సి ఎస్ ఆర్ పండ్ దివిస్ ద్వారా నాగులకుంట సుందరీకరణకు కోటి 30 లక్షలు కేటాయించిన విషయం ప్రజలకు గుర్తు చేశారు.

అలాగే భారీ వర్షాలు కురిస్తే చౌటుప్పల చెరువు నీరు ఎక్కడినుండి వెళ్లాలి అని ప్రశ్నించారు.

ఈ సమస్యకు నేటికీ ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ దారి చూపలేకపోతున్నారన్నారు. పైగా నీరు ప్రవహించేది స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని తెలిపారు. మొన్నటి వరకు పరిపాలించిన మున్సిపల్ చైర్మన్ ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేకపోయారన్నారు.

కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు మాత్రమే వివిధ అభివృద్ధి పనులకు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక్క రూపాయి తీసుకొచ్చి అభివృద్ధికి ఖర్చు చేయలేదన్నారు.

ఈ పర్యటనలో దూడల బిక్షం గౌడ్,రమణ గోని శంకర్, కైరం కొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం, పోలోజు శ్రీధర్ బాబు, రిక్కల సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్,ఉబ్బు బిక్షపతి,కట్ట కృష్ణ,పబ్బు వంశీ, యాస అశోక్ రెడ్డి, కడారి ఐలయ్య,వనం ధనంజయ,గోషిక పురుషోత్తం,అమృతం దశరథ,బడుగు కృష్ణ, పబ్బతి శేఖర్, తోకల సాయి,బుడ్డ సురేష్, గుండెబోయిన వేణు, పాలం అశోక్, ఒంగాల రమాకాంత్,కానుగు కొండల్,ఉష్కాగుల నాగరాజు,ఓరగంటి భాను, ఎరగోని మల్లేశం, బాతరాజు గణేష్ , శంకరయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించండి.

**బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... సి కే న్యూస్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలని కోరుతూ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బయ్యారం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## పాల సంఘం చైర్మన్ గా  ఆకుల లక్ష్మమ్మ నియామకం



చౌటుప్పల్. సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రం,స్వాములవారి లింగోటం గ్రామంలో మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సహకార సంగం ఎన్నికను ఆదివారంనిర్వహించారు. నూతన పాల సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల లక్ష్మమ్మ అశోక్ ఏకగ్రీవంగా నియామకమయ్యారు. డైరెక్టర్లు గా బందేల చంద్రమ్మ, కేశెట్టి సుజాత లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడిగే ఆనంద్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాతరాజు యాదయ్య, మాజీ పాల సంగం అధ్యక్షులు ఆకుల పద్మ, బీజేపీ నాయకులు రాధారపు సత్తయ్య, మల్లం రాములు, ఢిల్లీ మల్లారెడ్డి, ఆకుల శ్రీనివాస్,ఆకుల అశోక్, కేశెట్టి శ్రీను,బొగ్గుల ఇస్తారీ, బందెల చంద్రయ్య,బోడిగే ఆనంద్ తూర్పింటి శెంకర్, లోడే బిక్షం, చెన్నగోని వెంకటేష్, తూర్పింటి యాదయ్య, పాల సంగం డైరెక్టర్లు వివిధ పార్టీల అధ్యక్షులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పాల ఉత్పత్తి దారులు, కొనుగోలు దార్లు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై విద్యాధికారుల చర్యలు ఏవీ..!

- ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ.
- ప్రశ్నిస్తే ఎదురుదాడి... ప్రజాస్వామ్యంలో ఉన్నామా..?
- ఆమ్యామ్యాలకు అలవాటు పడిన విద్యాధికారులు ?
- కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి.
- నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న డిమాండ్.



ఎమ్మిగనూర్ సి కే న్యూస్ కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు దోపిడీ జరుగుతున్న విద్య అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నిస్తే ఎదురుదాడులు చేస్తున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. నర్సరీ ఫీజు ఒక ప్రైవేటు పాఠశాలలో 30000 అడ్మిషన్ ఫీజు పదివేలు తీసుకోవడం ఆశ్చర్యాన్ని గురిచేసిందన్నారు. విద్యను వ్యాపారంగా చేసి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో దండుకుంటున్న విద్య అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రన్నారు. కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు విషయమై అడిగితే మీ ఇష్టం వచ్చిన వాళ్ళు చెప్పుకోండి మా ఫీజు ఇంతే దీనికి ఏం చేయలేం అంటూ సమాధానం ఇస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను నడ్డి విరుస్తున్న. ప్రభుత్వము నిర్ణయించిన ఫీజు పట్టికను కార్పొరేట్ ,ప్రైవేటు పాఠశాలలు పాటించడం లేదు ఈ విషయమై విద్య అధికారులకు అనేక విద్యాసంఘాలు విన్నవించుకున్న విద్య అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం హాస్యాస్పదం అన్నారు. గత వారంలో జరిగిన ఓ సంఘటన ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాన్ని శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ విద్యాసంస్థ బయటికి నెట్టడం చూస్తూ ఉంటే మనము ప్రజాస్వామ్యంలో ఉన్నామా అని ఆశ్చర్యమేస్తుంద న్నారు. ఫీజుల విషయములో విద్య అధికారులు నోరు మెదపకపోవడం ఆమ్యాన్యములకు అలవాటు పడ్డారని అనుమానము రేకెత్తి స్తుంది. ఫీజుల నియంత్రణలో కలెక్టర్ వెంటనే చొరవ తీసుకుని ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా వ్యవస్థ లపై చర్యలు తీసుకుంటారు లేదు వేచి చూడాలన్నారు.

# తెలంగాణ తొలితరం వైతాళికులు

హైదరాబాద్ రాజ్యంలో తొలి తరం నాయకులు విద్యా, సాంస్కృతిక అభివృద్ధి కోసం కృషి చేశారు. పాఠశాలలు, సామాజిక సంస్థలు, పత్రికలు, రచనల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించారు. వీరిలో కేశవరావు కొరాట్కర్, సురవరం ప్రతాపరెడ్డి, మందముల నరసింగరావు, మాడపాటి హనుమంతరావు తదితరులు అగ్రభాగాన ఉంటారు.



**కేశవరావు కొరాట్కర్**

1867లో మహారాష్ట్రలోని పర్భణి జిల్లాలో జన్మించిన కేశవరావు కొరాట్కర్ గుల్బర్గా నుంచి న్యాయవాద వృత్తిని ప్రారంభించాడు. ఈయన ఆర్య సమాజ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించాడు. 1907లో వివేకవర్ధిని పాఠశాలను వామన్‌రావు నాయక్, గణపతి హార్దికర్‌తో కలిసి ఏర్పాటు చేశాడు. 1915లో వామన్‌రావు నాయక్‌తో కలిసి హైదరాబాద్ సోషల్ సర్వీస్ లీగ్‌ను స్థాపించాడు.

1918లో స్థాపించిన హైదరాబాద్ స్టేట్ రీఫార్మ్స్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా పనిచేశాడు. 1920లో హైదరాబాద్‌లో మరాఠీ లైబ్రరీని ఏర్పాటు చేశాడు. సర్? అలీ ఇమామ్ దివాన్‌గా ఉన్న సమయంలో కేశవరావు కొరాట్కర్ హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఈయన మరణానంతరం హైదరాబాద్?లోని నారాయణగూడలో 1940, జులై 29న కేశవ మెమోరియల్? అనే విద్యా సంస్థను స్థాపించారు.

**సురవరం ప్రతాపరెడ్డి**

తెలంగాణ తొలి తరం వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యానికి ప్రతీక. 1896, మే 28న బోరవెల్లి గ్రామంలో రంగమ్మ, నారాయణరెడ్డి అనే దంపతులకు జన్మించాడు. స్వస్థలం గద్వాల జిల్లా అలంపూర్? తాలుకాలోని ఇటికాలపాడు. ఈయన రచించిన రామాయణ రహస్యాలు సురవరం ప్రతాపరెడ్డి గ్రంథావలోకన దక్షకూ ఆలోచనా శక్తికి, పరిశోధనా పాటవానికి నిదర్శనం. ఈయన కథా రచన తలమానికం నిరీక్ష అనే కథ. ఈయన రచించిన వింత విడాకులు అనే కథలో తెలంగాణ సామాజిక వాతావరణం కళ్లముందు కదలాడుతుంది.

వయోజన విద్య కోసం యవజన విజ్ఞానం అనే గ్రంథాన్ని రచించాడు. సురవరం ప్రతాపరెడ్డి రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందిన తొలి తెలుగు రచయిత సురవరం ప్రతాపరెడ్డి. ఇతను విజ్ఞాన వర్ధిని పరిషత్తును స్థాపించి ఎందరో రచయితలను, పరిశోధకులను తీర్చిదిద్దాడు. ఈయన 1926, మే 10న గోల్కొండ పత్రిక (అర్ధ వార పత్రిక)ను స్థాపించారు.

ఇది బుధ, శనివారాల్లో వెలువడేది. తెలంగాణలో కవులు లేరన్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన ముడుంబై వెంకటాచార్యులు ఒక పుస్తకం మీద 1934లో గోల్కొండ పత్రికలో సమీక్ష రాస్తూ నిజాం రాజ్యంలో తెలుగు కవులు పూజ్యం అని వ్యాఖ్య చేశారు. దీనికి బదులుగా గోల్కొండ కవుల సంచికలో 354 కవుల రచనలతో సురవరం ముద్రించాడు. 1943లో ఆంధ్ర సారస్వత పరిషత్? స్థాపనకు విశేష కృషి చేశారు. సుజాత పత్రిక సంపాదకుడిగా కూడా పనిచేశారు.

**మందముల సరసింగరావు**

1896, మార్చి 17న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జన్మించాడు. తలకొండపల్లి మండలానికి చెందినవాడు. 1916లో తన మిత్రులతో కలిసి వామన్ నాయక్?? అధ్యక్షతన యంగ్? మెన్? యూనియన్?ను స్థాపించాడు. 1912లో ఆంధ్ర జన సంఘాన్ని స్థాపించిన వారిలో ఈయన ఒకరు. 1927లో రయ్యత్? అనే ఉర్దూ పత్రికను స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టాడు. నిజాంను విమర్శించినందుకు ఈ పత్రికను నిషేధించారు. ఆ తర్వాత 1931లో దీనిని దినపత్రికగా ప్రారంభించారు.

1937లో జరిగిన నిజామాబాద్? ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించాడు. 1938-%-%42 మధ్యకాలంలో నిజాం లెజిస్లేటివ్? కౌన్సిల్? సభ్యులుగా ఉన్నాడు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాద్? శాసనసభకు ఎన్నికయ్యారు. 1954లో ల్యాండ్? కమిషన్? చైర్మన్?గా వ్యవహరించారు. మహాత్ముడి నిర్మాణ కార్యకలాపాలపై ఎక్కువ ఆసక్తితో భారత సేవక్? సమాజ్? స్థాపించి దానికి అధ్యక్షుడు అయ్యాడు. 1957-%-%62 మధ్యకాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు. నిజాం కాలంలో దుష్పరిపాలనను వర్ణిస్తూ 50 సంవత్సరాల హైదరాబాద్? అనే గ్రంథాన్ని స్వీయ చరిత్రగా వర్ణించాడు.

మాడపాటి హనుమంతరావు

తెలంగాణ సంస్కృతీ వికాసానికి ఆద్యుడు మాడపాటి హనుమంతరావు. 1885, జనవరి 22న కృష్ణా జిల్లాలోని నందిగామ తాలుకా పొక్కునూర్?లో జన్మించారు. ఈయన బిరుదులు ఆంధ్ర పితామహుడు, సహకార రత్న. 1914-%-%15 మధ్యకాలంలో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయానికి కార్యదర్శిగా పనిచేశాడు. 1928లో నారాయణగూడలో ఆంధ్ర బాలికోన్నత పాఠశాలను స్థాపించారు. తెలుగు మాధ్యమాన్ని బోధనా భాషగా నిర్వహించారు. 1921, నవంబర్? 12న హైదరాబాద్?లోని

వివేకవర్ధిని ఉన్నత పాఠశాల సభా మందిరంలో హిందూ సంఘ సంస్కరణ సభ జరిగింది. ఈ సమావేశానికి పుణె మహిళా విశ్వవిద్యాలయం స్థాపకుడు దొండేపంత్? కార్వే అధ్యక్షత వహించారు. ఇందులో మరాఠీ, కన్నడ భాషల్లో మాట్లాడాలని, తెలుగులో ప్రసంగించరాదని హేళన చేశారు. దీంతో 1921, నవంబర్ 12న మాడపాటి నిజాం రాష్ట్ర ఆంధ్రజన సంఘాన్ని స్థాపించాడు. దీనికి కార్యదర్శిగా వ్యవహరించారు. తెలంగాణ విమోచన చరిత్రను మాడపాటి తెలంగాణలో ఆంధ్రోద్యమం (1950) గ్రంథంగా రచించారు. భారత ప్రభుత్వం మాడపాటి హనుమంతరావును 1955లో పద్మవిభూషణ్? అవార్డుతో సత్కరించింది. ఈ అవార్డు పొందిన తెలుగు వ్యక్తిగా గుర్తింపు పొందాడు.

# వారాహి నవరాత్రిళ్లు 2025: జూన్ 26 నుంచి 9 రోజులు అమ్మవారిని పూజిస్తే ...నరఘోష పోతుంది..!

హిందువులు దీర్ఘకాలంగా సమస్యలతో ఇబ్బంది పడుచున్నప్పుడు.. పండితులను సంప్రదిస్తారు. ఏ వ్యక్తికైనా జీవితములో ఎదుగుతున్నప్పుడు దృష్టి దోషము కలుగుతుందని నమ్ముతుంటారు . అలాంటి దృష్టి దోషాలు, దిష్టి దోషాలు, నరఘోష, మానసిక వ్యాధులు, సమస్యలు పిశాచ పీడా భయాందోళనలు వంటివి తొలగడానికి వారాహిమాత పూజ చాలా విశేషమైనదని పండితులు చెబుతున్నారు. వారాహి నవరాత్రి ఉత్సవాల సమయంలో అమ్మవారిని పూజిస్తే నరఘోష తొలగుతుంది. ప్రతి ఏడాది ఆషాఢ శుద్ద పాడ్యమి నుంచి నవమి దాకా తొమ్మిది రోజులు పాటు వారాహి నవరాత్రులు జరుపుకోవాలి. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 4 వరకు వచ్చాయి. చాలా మంది భక్తులు వారి కోరికలు నెరవేరాలని, కష్టాలు తొలగిపోవాలని నిష్ఠగా వారాహి నవరాత్రులను జరుపుతారు.



**వారాహి మాత పూజ ఫలితం ఇదే..!**

వారాహి నవరాత్రుల సమయంలో పూజలు చేసి, ఈ ఉత్సవాల్లో పాల్గొనడం వలన ఐశ్వర్యం కలుగుతుంది, శుభం కలుగుతుంది. ఆధ్యాత్మిక అభివృద్ధికి, శుద్ధికరణకు కూడా ఇది మంచి సమయం.

వారాహి మాత భక్తులు ఈ పండుగ సమయంలో ఉపవాసం చేస్తూ, నిష్ఠగా పూజలు చేస్తారు.

దిష్టి దోషాలు, దృష్టి దోషాలు, నరఘోష, మానసిక సమస్యలు, అయాసం, ఆందోళనలను తొలగించడానికి వారాహి మాతకు పూజ చేయడం మంచిది.


అలాగే వారాహి మాతను ఆరాధించడం వలన గుర్తింపును పొందవచ్చు. అనుకున్న పనులు పూర్తవుతాయి. సత్ఫలితాలను కూడా పొందవచ్చు.

**అమ్మవారికి ఎలా పూజ చేయాలి?**

వారాహి నవరాత్రులను సాధారణంగా మన ప్రాంతాలలో జరపరు. చాలా మంది ఇళ్లల్లో అమ్మవారి చిత్రపటాన్ని కూడా పెట్టరు. అయినా సరే అమ్మవారికి ఈ నవరాత్రుల సమయంలో పూజ చెయ్యచ్చు. అందులో తప్పు లేదు. పూజ చేసేటప్పుడు చిన్న ఫోటోని పెట్టి, ఎర్రటి పూలను సమర్పించి, అష్టోత్తరం చదువుకుని పూజ చేసుకోవాలి.

దీపం, దూపం, అష్టోత్తరం, నైవేద్యం, హారతితో పూజను పూర్తి చేయాలి. సులభంగా పూజ చేసినా అమ్మవారికి ఏదైనా ప్రసాదాన్ని నివేదన చేయాలి. అమ్మవారు ఉగ్ర స్వరూపిణి కనుక పానకం, వడపప్పు తప్పక పెట్టండి. పులగం, పాయసం ఇలా ఎవరికి నచ్చినట్టు వాళ్లు పెడతారు. పండ్లు కూడా నైవేద్యంగా సమర్పించాలి. సులభంగా, మంచి రోజులు కావడంతో, అమ్మవారికి పూజ చేసుకుని నివేదన చేయవచ్చు. ప్రాణ ప్రతిష్ఠ చేయకుండా పైన చెప్పినట్లుగా పూజ చేయొచ్చు. నవరాత్రులు పూర్తయిన తర్వాత తొమ్మిదో రోజు గానీ, పదో రోజు గానీ అమ్మవారి చిత్రపటాన్ని పైన పెట్టేసుకోవచ్చు. మళ్ళీ ఎప్పుడైనా పూజ చేసేటప్పుడు ఆ పటాన్ని వాడుకోవచ్చని పండితులు చెబుతున్నారు.

# తులం బంగారం ధర లక్ష దాటింది.. అయినా తగ్గని బంగారం కొనుగోళ్లు.. మెయిన్ రీజన్ ఇదే..!



రికార్డు ధరలు ఉన్నప్పటికీ, కిందటి ఆర్థిక సంవత్సరంలో ఇండియాలో బంగారం డిమాండ్ 782 టన్నులకు చేరింది. కరోనా ముందుస్థాయి యావరేజ్ కంటే 15 శాతం ఎక్కువగా ఉంది. నగలకు డిమాండ్ కాస్త తగ్గినప్పటికీ, బంగారం బార్స్, కాయిన్లలో పెట్టుబడులు పెరిగాయి. కిందటి ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్లు వీటిలో చేసిన పెట్టుబడుల విలువ ఏడాది లెక్కన 25 శాతం పెరిగింది. 2024 మధ్యలో కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం 15శాతం నుంచి 6 శాతానికి తగ్గించడం దీనికి సపోర్ట్ చేసింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బంగారం డిమాండ్ 725 టన్నుల దగ్గర ఉంటుందని యూబీఎస్ అంచనా వేస్తోంది. 2026%-%27 లో గృహ వినియోగం నిలకడగా ఉంటుందని, ఫలితంగా గోల్డ్ డిమాండ్ 800 టన్నులకు చేరుతుందని లెక్కించింది. ఫిజికల్ సేవింగ్స్, ముఖ్యంగా రియల్ ఎస్టేట్, బంగారంలో ఇన్వెస్ట్‌మెంట్లు పెరగడం ఇందుకు కారణమని తెలిపింది. ఫైనాన్షియల్ కంపెనీ యూబీఎస్ ప్రకారం..

2019%-%20 నుంచి బంగారం ధరలు రెట్టింపు అయ్యాయి. దీనితో భారతీయ గృహ ఆస్తుల విలువ కూడా బాగా పెరిగింది. 2026 నాటికి బంగారం ధర ఔన్స్ (28 గ్రాముల)కు 3,500 డాలర్లకు చేరుతుందని అంచనా. ఇందుకు ట్రేడ్ టెన్షన్స్, ద్రవ్యోల్బణం, జియోపొలిటికల్ రిస్కులు కారణం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇండియాలో బంగారం వాల్యూమ్ డిమాండ్ కాస్త తగ్గినప్పటికీ, ఎక్కువ ధరల వల్ల నెట్ ఇంపోర్ట్స్ విలువ 55%-%60 బిలియన్ డాలర్ల (జీడీపీలో 1.2శాతం)కు చేరుకునే అవకాశం ఉంది.

## నావికాదళంలో చేరిన ఐఎన్ఎస్ అర్నాలా



జలాంతర్గామి వ్యతిరేక యుద్ధనౌకల్లో మొదటిది అయిన ఐఎన్ఎస్ అర్నాలా విశాఖపట్టణంలోని నావల్ డాక్ యార్డ్ లో డిఫెన్స్ స్టాఫ్? చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సమక్షంలో భారత నావికాదళం తూర్పు నావల్ కమాండు?లోకి ప్రవేశించింది. ఈ వేడుకకు తూర్పు నావికాదళ కమాండులోని ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్%-%ఇన్%-%చీఫ్? నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నావికాదళ అధికారులు, పూర్వపు అర్నాలా మాజీ కమాండింగ్ అధికారులు, అతిథులు, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ), లార్సెన్స్ అండ్ టూబ్రో షిప్ బిల్డింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు. విస్తృత శ్రేణి జలాంతర్గామి వ్యతిరేక కార్యకలాపాల కోసం రూపొందించిన ఐఎన్ఎస్ అర్నాలా, సబ్ సర్ఫేస్ సర్వైలెన్స్ ఇంటర్ డిక్షన్, సెర్చ్ రెస్క్యూ మిషన్లు, తక్కువ ఇంటెన్సిటీ మారిటైమ్ ఆపరేషన్స్(ఎల్ఐఎంఓ) నిర్వహించడానికి సన్నద్ధమైంది.

77 మీటర్ల పొడవు ఉన్న ఈ యుద్ధనౌక, 1490 టన్నులకు పైగా స్థూల టన్నులతో, డీజిల్ ఇంజిన్ వాటర్ జెట్ కలయికతో నడిచే అతిపెద్ద భారతీయ నావికాదళ యుద్ధనౌక. ఐఎన్ఎస్ అర్నాలా భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడమే కాకుండా, స్వదేశీ డిజైన్, ఇంజినీరింగ్, తయారీ విజయాన్ని కూడా హైలైట్ చేస్తుంది. భారతదేశం మరింత స్వావలంబన దిశగా తన సముద్ర ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పుడు, ఐఎన్ఎస్ అర్నాలా జాతీయ బలం, పారిశ్రామిక భాగస్వామ్యం, నావికా నైపుణ్యానికి గర్వ చిహ్నంగా నిలుస్తుంది.

## ఇండియన్స్ జీవన విధానం.. అప్పటికీ.. ఇప్పటికీ తేడా ఇదే..సోషల్ మీడియాలో వైరల్ ..

భారతీయుల జీవన విధానంపై సోషల్? మీడియాలో ఓ పోస్ట్? వైరల్? అవుతుంది. 1970లో భారతీయులు జీవనశైలి ఎలా ఉంది.. 2025 లో ఎలా ఉంది.. అప్పటికి .. ఇప్పటికి తేడా ఏంటి.. ప్రజల ఆలోచనలు అప్పుడెలా ఉన్నాయి.. ఇప్పుడెలా ఉన్నాయి.. అనే విషయాలు సోషల్? మీడియాలో హల్ చల్? చేస్తున్నాయి. భారతీయుల జీవన విధానం రోజు రోజు రోజుకు మారుతుంది. అలాటే మధ్య తరగతి ప్రజల జీవన విధానంలో చాలా మార్పులు కనపడుతున్నాయి. 1970 వ సంవత్సరానికి... ఈ ఏడాది ( 2025) జీవితం ఎలా మారిపోయింది.. అప్పటికి .. ఇప్పటికి పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నాయి.. మొదలగు విషయాల గురించి ప్రొఫెషనల్ హిమాన్షు కల్రా చేసిన లింక్డ్ఇన్ పోస్ట్ సోషల్? మీడియాలో వైరల్ అయింది. 1970 నాటి లైఫ్? స్టైల్?.. ఆర్థికంగా పెరుగుదల... మనశ్శాంతి మొదలగు విషయాల గురించి పోస్ట్? చేశారు. సోషల్? మీడియాలో వైరల్? అవుతున్న పోస్ట్? వివరాల ప్రకారం అప్పుడు ప్రజల జీవన విధానం చాలా సరళంగా ఉండేదని.... డిగ్రీ అయిన వెంటనే .. ఏదొక ఉద్యోగంలో స్థిరపడేవారు.. డబ్బును సంపాదించేవారు.. పెళ్లి చేసుకొని.. పిల్లలతో సంతోషంగా ఉండేవారు.. కానీ 2025లో, పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం మధ్య తరగతి ప్రజలు జీవితంలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అప్పుడు చాలా ఈజీగా కళాశాలలో చదువుకునేవారు... కాని ఇప్పుడు కాలేజీలో సీటు రావాలంటే ఎంతో కష్టపడాలి. లక్షలు డొనేషన్లు కట్టాలి.. పెద్ద ఎత్తున రికమండేషన్లు కావాలి. ఎడ్యుకేషన్? లోన్? తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరగాలి... ఎలాకొలా సీటు సంపాదించి డిగ్రీ సాధించామంటే జాబ్? వస్తుందని గ్యారంటీ లేదు. డిగ్రీ అయిన తరువాత టెక్నికల్? కోర్సుల వెంట పడాలి.. అలా జీవితం సగం అయిపోతుంది. అయినా సరే... ఉద్యోగాలు దొరకడం కష్టం. ప్రైవేట్? సంస్థల్లో చేరినా.. క్వాలిఫికేషన్? తగిన జాబ్? రాదు.. జీతాలు సరిపోకపోయినా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఇంట్లో పెద్దవాళ్ల పోరు భరించలేక పెళ్లి చేసుకుంటారు... పిల్లలను కంటారు. ఇక కుటుంబ ఖర్చుల కోసం భార్యభర్తలు ఇద్దరు ఉరుకుల పరుగుల జీవితం గడుపుతున్నారు. ఇక ఆరోగ్య విషయంలో అప్పుడు ఎంతో మనశ్శాంతిగా జీవించేవారు.. ఏడాదికొకసారి ఫ్యామిలిట్రిప్? తో ఎంజాయి చేసేవారు. కాని ఇప్పుడు.. మనశ్శాంతి లేకుండా నిత్యం బిజీగా గడుపుతున్నారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినా ఉపయోగం లేదని హిమాన్షు తన పోస్ట్?లో స్పష్టం చేశారు.నెటిజన్ల కామెంట్లను ఒకసారి పరిశీలిస్తే... అప్పుడు.. ఇప్పుడు స్థిరత్వం.. ఆలోచన విధానం ఎలా మారిందోనని సొంత కష్టాలను పంచుకున్నారు. ఒకరు అప్పటికీ..... ఇప్పటికీ... జీవనవిధానంలో అతి పెద్ద మార్పు వచ్చిందని రాశారు. ఇంకొకరు 1970 లైఫ్? ఈజ్? అచ్చీవ్? మెంట్?.. 2025 లైఫ్? ఈజ్? స్ట్రగుల్? అండ్? ప్రోబ్లమ్స్?.. కాంపర్?మైజ్? అని చెప్పుకొచ్చారు.

## సీసీఐలో మేనేజర్ పోస్టులు




కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మేనేజర్ పోస్టుల భర్తీకి అప్లికేషన్లు కోరుతున్నది. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆఫ్?లైన్ ద్వారా అప్లై చేయవచ్చు.

పోస్టులు: మేనేజర్ 07, డిప్యూటీ మేనేజర్ 06.

ఎలిజిబిలిటీ: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎంబీఏ, ఎంఎంఎస్, పీజీడీఎంలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

అప్లికేషన్: ఆఫ్??లైన్ ద్వారా. చిరునామా చీఫ్ జనరల్ మేనేజర్(హెచ్ఆర్ డీ), ది కాటన్ కార్పొరేషన్ ఆఫ్? ఇండియా లిమిటెడ్, ఐదో అంతస్తు, కపాస్ భవన్, ప్లాట్ నెం 3ఏ, సెక్టార్%-%10, సీబీడీ బేల్ పూర్, నవీ ముంబయి.

లాస్ట్ డేట్: జులై 16.

సెలెక్షన్ ప్రాసెస్: ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? క్యాడర్ లోనే అనుమానం

మాజీ రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? కేవలం కుమార్తె పదవి కోసమే ఆయన పార్టీ మారినట్లు కనపడుతుంది. ఉన్న రాజ్యసభ పదవి పోయింది. ఏదో కేబినెట్ హోదా పదవి ఇచ్చారు కానీ కేకే కు బీఆర్ఎస్ లో ఉన్నంత ప్రాధాన్యత లేదని స్పష్టంగా అర్థమయింది. కేవలం తన కుమార్తె మేయర్ పదవిని నిలబెట్టుకోవడం కోసమే కేకే పార్టీ మారినట్లు అర్థమవుతుంది. ఆయనకు ఈ వయసులో కావాల్సింది తనకు పదవులు కాదు. తన వారసులు రాజకీయంగా నిలదొక్కుకోవడమే. అందుకే రాజ్యసభ చాలా రోజులు పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశారు. తర్వాత ఇప్పుడు కేకే కామ్ గానే ఉన్నారు. కుమార్తె మేయర్ పదవి మాత్రం క్షేమంగా ఉండటం ఒకరకంగా ఊరటఅయినప్పటికీ ఆయన చేసిన పని సరైనదేనా? అన్నది చర్చనీయాంశమైంది.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి...**

జర్నలిస్టుగా ఉన్న కే కేశవరావు తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ లోనే ఎక్కువ కాలం గడిచింది. అనేక పదవులు కూడా పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత కూడా సామాజికవర్గం కోణంలో ఆయనకు రాజకీయంగా నాడు కాంగ్రెస్, ఆ తర్వాత బీఆర్ఎస్ లో మంచి ప్రిఫెరెన్స్ ఇచ్చారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత కేకే బీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ కు దగ్గరయ్యారు. . కేసీఆర్ కూడా కేకేకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు. పార్టీలో కీలక పదవి అప్పగించడమే కాకుండా ముఖ్యమైన విషయాలను కేకేకు కేసీఆర్ అప్పగించేవారు. దీంతో పాటు పదేళ్ల పాటు బీఆర్ఎస్ లో ఉన్న కె. కేశవరావు రెండు సార్లు రాజ్యసభ స్థానాన్ని దక్కించుకున్నారు.

**అధికారం కోల్పోయిన వెంటనే...**

కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. మ్యానిఫేస్టో కమిటీ నుంచి పార్టీలో ప్రధాన బాధ్యతలను కూడా కేశవరావుకు కేసీఆర్ అప్పగించారు. పార్టీలో సెక్రటరీ జనరల్ ను చేశారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా కూడా వ్యవహరించారు. అలా అన్ని రకాలుగా కేసీఆర్ కేకేను అందలం ఎక్కించారు. అంతేకాదు జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగితే ఆయన కుమార్తె విజయలక్ష్మికి మేయర్ గా నియమించారు. అలాంటి కేశవరావు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన వెంటనే జెండా మార్చేశారు. కారణం ఏదీ చెప్పకపోయినా, చెప్పలేనంత కారణాలు లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లోనే కే కేశవరావు పార్టీ మారినట్లు నాడు స్పష్టంగా అర్థమయింది. ఎందుకంటే రాజ్యసభ పదవికి రాజీనామా చేసి పార్టీ మారాల్సిన అవసరం లేదు.


**ప్రభుత్వ సలహాదారుగా నియమించినా...**


కానీ కుమార్తె మేయర్ పదవి కోసమేనని అందరికీ అర్థమయింది. రాజ్యసభ పదవిని త్యాగం చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావను ప్రభుత్వం నియమించింది. కేకేకు కేబినెట్ హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాజీనామా చేసిన రెండు రోజుల్లోనే కె.కేశవరావును నామినేటెడ్ పోస్టులో ప్రభుత్వం నియమించింది. కానీ కేకే పార్టీలో చేరిన నాటి నుంచి పెద్దగా యాక్టివ్ గా పార్టీలో కనిపించడం లేదు. అస్సలు కాంగ్రెస్ లో కేకే ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు తరచూ మీడియా ముందు కనిపించే కే కేశవరావు అసలు కెమెరాలవైపు కూడా చూడటం లేదు. ఆయన అనుకున్న లక్ష్యం కుమార్తె పదవిని కాపాడుకోవడమే. అది మాత్రం నెరవేరింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆయనను గుర్తించడం లేదన్నది వాస్తవం. ఇటీవల కేసీఆర్ ను పొగుడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎటు వైపు తీసుకెళతాయన్న చర్చ జరుగుతుంది.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

- క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు
- మానవ పరమైన తప్పిదాలకు చెక్
- వైద్యుల పని సులభతరం
- దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు
- రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు
- వేగంగా నూతన ఔషధాల పరిశోధన







మనిషి తన మేథస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేథ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్ల పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.

# విజయ్‌కి చెప్పిన కథ ఏం చేశావ్ ప్రదీప్...?



తమిళ యువ సంచలనం ప్రదీప్ రంగనాథన్. ఇతడు దర్శకుడిగా కోమలి అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చాడు. ఆ సినిమా కామెడీ జర్నీ అద్భుతంగా సాగింది. సినిమాను అతడు తీసిన విధానంకు చాలా మంది ఫిదా అయ్యారు. కానీ కొన్ని కారణాల వల్ల తదుపరి సినిమా కోసం చాలా కాలం వెయిట్ చేయాల్సి వచ్చింది. కాస్త ఆలస్యం అయినా కూడా మరో అద్భుతమైన సినిమాను దించాడు. లవ్ టుడే అంటూ యూత్ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యే విధంగా సినిమాను తీసుకు వచ్చాడు. ఆ సినిమాతో తమిళ్‌లోనే కాకుండా అన్ని భాషల్లోనూ మంచి గుర్తింపు దక్కించుకున్నాడు. అందుకే ఆయనతో అన్ని భాషల ఫిల్మ్ మేకర్స్ సినిమాలను తీయాలని కోరుకుంటున్నారు.

ఇటీవల డ్రాగన్ అనే సినిమాలో హీరోగా నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. దర్శకుడిగా, హీరోగా రెండు పడవల ప్రయాణం చేస్తున్న ప్రదీప్ రంగనాథన్ ప్రస్తుతం లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ సినిమాతో పాటు డ్యూట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. త్వరలోనే సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ సినిమాలు రాక ముందే ప్రదీప్ రంగనాథన్ తదుపరి సినిమా ఏంటా అనే చర్చ మొదలైంది. చాలా రోజుల క్రితం ఈ యువ దర్శకుడు సూపర్ స్టార్ విజయ్‌కి ఒక కథ చెప్పాడట. ఆ సమయంలోనూ మీడియాలో పుకార్లు అంటూ వార్తలు వచ్చాయి. కానీ ఆ సమయంలో ప్రదీప్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. ఆయన సన్నిహితులు మాత్రం విజయ్‌కి ప్రదీప్ కథ చెప్పిన మాట వాస్తవం అన్నట్లుగా చెప్పుకొచ్చారు. విజయ్ తో ఒక మంచి



ఎంటర్‌టైనర్‌ను తీయాలని ప్రదీప్ కోరుకున్నాడు. కానీ విజయ్ సినిమా ఇండస్ట్రీని వదిలేయబోతున్నాడు. ప్రస్తుతం చేస్తున్న సినిమా తర్వాత విజయ్ నుంచి సినిమాలు వచ్చే అవకాశం లేదు. అందుకే విజయ్ కి చెప్పిన కథను ప్రదీప్ రంగనాథ్ ఏం చేస్తాడు అనే చర్చ జరుగుతూ ఉంది. ఈ సమయంలో ఆ కథను పట్టాలెక్కించేందుకు గాను ప్రదీప్ ప్రయత్నాలు చేస్తున్నాడని, ఆ కథతో ఏజీఎస్ బ్యానర్ భారీ సినిమాను నిర్మించేందుకు సిద్ధంగా ఉంది అంటూ తమిళ మీడియా సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.శ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం విజయ్ కి చెప్పిన కథను స్వల్పంగా మార్చి తానే హీరోగా స్వీయ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్ సినిమాను చేయాలని ఫిక్స్ అయ్యాడట. అందుకే నిర్మాణ సంస్థను సంప్రదించాడని తెలుస్తోంది. అప్పట్లో కూడా విజయ్ తో సినిమా అనుకున్నప్పుడు ఆ నిర్మాణ సంస్థనే ముందుకు వచ్చింది. ఇప్పటికీ ఆ కథను నిర్మించేందుకు గాను ఆ నిర్మాణ సంస్థ రెడీగా ఉంది. అందుకే ప్రదీప్ రంగనాథన్ ఆ కథను కార్యరూపం దాల్చే ప్రయత్నాలు చేస్తున్నాడు. ప్రస్తుతం చేస్తున్న సినిమాలు వచ్చిన తర్వాత అంటే ఇదే ఏడాది చివరి వరకు ప్రదీప్ కొత్త సినిమాను మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి.

**సుప్రీత నాయుడు - ది సోషల్ మీడియా డార్లింగ్ విత్ బిగ్ స్క్రీన్ డ్రీమ్స్**



**పూజిత యొక్క పూల ఫ్లెయిర్ సరస్సు ద్వారా తల తిప్పుతుంది**

# కన్నప్పలో ప్రభాస్ వచ్చేదెప్పుడు?



మంచు విష్ణు కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న సినిమా కన్నప్ప ఇప్పటికే దేశవ్యాప్తంగా మంచి బజ్ ను సొంతం చేసుకుంది. శివ భక్తుడు అయిన కన్నప్ప జీవిత కథ ఆధారంగా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి టీజర్, ట్రైలర్ ద్వారా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా సినిమాలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ వంటి స్టార్ క్యాస్టింగ్ ఉండటంతో సినీప్రియుల్లో ఆసక్తి రెట్టింపు అయింది. శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతిగా కాజల్, నందీ పాత్రలో ప్రభాస్ కనిపించనున్నారు.ఈ సినిమా జూన్ 27న గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే విష్ణు అమెరికాలో వివిధ ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొంటూ సినిమాకు పాజిటివ్ హైప్ తీసుకొస్తున్నారు. ట్రైలర్‌లోనూ భారీ యాక్షన్, ఎమోషనల్ కంటెంట్ చూపించడంతో సినిమా విజువల్స్, స్కేల్ మీద అంచనాలు మరింతగా పెరిగాయి. మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, డైలాగ్స్ అన్నీ కంటెంట్ బలం గురించి హింట్ ఇస్తున్నాయి.ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ప్రభాస్ పాత్రకు సంబంధించిన క్లారిటీ బయటకు వచ్చింది. సినిమాలో ప్రభాస్ పాత్ర మొత్తం సెకండాఫ్‌లోనే వస్తుందట. అదీ కూడా దాదాపు అరగంట నిడివి ఉన్న పాత్ర అని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. అంటే అతను మామూలు గెస్ట్ అప్పీరియన్స్ కాదన్నమాట. కథకు కీలక మలుపు వచ్చే సమయంలో ప్రభాస్ పాత్ర ఎంటర్ అవుతుందని, కథను కొత్త దిశగా మలుపు తిప్పేలా ఉంటుందని తెలుస్తోంది.ఈ మ్యాటర్ బయటకు రావడంతో ప్రభాస్ ఫ్యాన్స్ లో ఆనందం నెలకొంది. ఎందుకంటే ఆయన పాత్ర చాలా పవర్‌ఫుల్ గా ఉండబోతోందన్న మాట. ట్రైలర్‌లో చూపించిన రెండు సన్నివేశాలు ఈ పాత్ర బలాన్ని సూచిస్తున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నందీ పాత్రగా ప్రభాస్ కనిపించడం విశేషం. ఇది కేవలం కమెర్షియల్ యాంగిల్‌కే కాకుండా, కథలోని భక్తిని సూచించే కీలక పాత్ర కావడం సినిమాకు పెద్ద ఎస్సెట్ అవుతుంది.ప్రస్తుతం సినిమాకు సంబంధించి ప్రమోషన్ పనులు కొనసాగుతున్నాయి. సినిమా విజువల్ ఎక్స్‌పీరియన్స్‌కు తగినట్టుగా టీమ్స్ పని చేస్తున్నాయి. మొత్తంగా చెప్పాలంటే, ప్రభాస్ పాత్ర కేవలం స్టార్డం కోసమే కాకుండా కథలో కీలకంగా ఉండబోతుందన్న టాక్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేస్తోంది. కన్నప్ప సినిమా జూన్ 27న థియేటర్లలో విడుదలవుతున్న విషయం తెలిసిందే. ఇక బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ ఏ రేంజ్ లో ఉంటాయో చూడాలి.